# బ్యాంకుల భద్రతపై అధికారులు దృష్టి పెట్టాలి



16లో.. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 24, జనవరి 2025 | 16 పేజీలు


## వరంగల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై

# ప్రత్యేక దృష్టి

మంత్రి కొండా సురేఖ

నియోజకవర్గం లోని డివిజన్ లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు..

**వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త :** వరంగల్ (తూర్పు) నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ తెలిపారు. గురువారం నియోజక వర్గ పరిధి లోని 22 వ డివిజన్ మర్రి వెంకటయ్య కాలనీ లో ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఏం ఏ )నిధులు రూ.2 కోట్ల 60 లక్షల తో 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షల తో చేపట్టనున్న సి సి రోడ్ లు డ్రైనేజీ పనులకు 35 వ డివిజన్ లోని ఏ సి నగర్ లో ప్యాకేజీ 7 లో భాగం గా స్మార్ట్ సిటీ నిధులు రూ.2 కోట్ల 90 లక్షల వ్యయంతో ప్యాకేజీ 7 లో భాగం గా నిర్మించే సి సి రోడ్డు పనులను అదే డివిజన్ లో రూ 30 లక్షల బల్దియా సాధారణ నిధులతో నిర్మించే అంతర్గత రహదారుల పనులను గురువారం మంత్రి ప్రారంభించారు.



16 లో..



నీచ రాజకీయాలు మానుకోవాలి..

పదేళ్లలో చేసింది లేదు, మేము చేస్తుంటే ఓర్వలేకపోతున్నారు.

గ్రామసభలను అడ్డుకునే పనిలో గులాబీ శ్రేణులు ఉన్నారు

రాజకీలకు అతీతంగా అర్హుల జాబితా..

అర్హుందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు..

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

## గ్రామ సభలు అడ్డుకుంటే

# సహించేది లేదు..

2లో..

**హన్మకొండ బ్యూరో. ప్రభాతవార్త:** గ్రామసభ లను అడ్డుకుంటే సహించేది లేదని, ఇప్పటికైనా నీచ రాజకీయాలు మానుకోవాలి అని, అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వస్తాయని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ ఒక ప్రవేటు హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుస్తున్నాం అని నాలుగు నెలలు ఆలస్యమైనా ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నం అని గ్రామ సభలు ఏర్పాటు చేసి లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నాంఅని అన్నారు. గ్రామ సభలకు డిస్టర్బ్ చేస్తూ, ప్రజలను రెచ్చగొడుతున్నారు.





## దమ్ముంటే ప్రజా క్షేత్రంలో

# తేల్చుకుందాం..

తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు...

కాంగ్రెస్ పార్టీ కన్నాయిగూడెం మండల ఇంచార్జి జాడి రాంబాబు.



**ములుగు జిల్లా, ప్రభాత వార్త :** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రం లోని బుట్టాయిగూడెం గ్రామంలో గురువారం ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించారు.ఈ గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు జాబితాలో వచ్చినటువంటి అర్హుల జాబితా మండల అధికారులు ప్రజల సమక్షంలో విడుదల చేశారు. ఈ క్రమంలో బుట్టాయిగూడెం కొత్తూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అకస్మాత్తుగా పురుగుమందు సేవించడంతో గ్రామసభ రసాభాసగా మారింది. ఈ ఘటనపై కాంగ్రెస్ పార్టీ కన్నాయిగూడెం మండల ఇంచార్జి జాడి రాంబాబు ప్రతిపక్ష పార్టీల కుట్రపూరిత కుతంత్రాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కన్నాయిగూడెం మండల ఇంచార్జి జాడీ రాంబాబు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొంతమంది నాయకులు బుట్టాయిగూడెం కొత్తూరు గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ భర్త బిఆర్ఎస్ కార్యకర్త కుమ్మరి నాగేశ్వరావు నాగయ్య ను వారి మాటలతో రెచ్చగొట్టి సక్రమంగా నడుస్తున్నటువంటి ప్రజా పాలన గ్రామ సభను గంధరగోళంగా మార్చారన్నారు.

2లో..

## గ్రామ సభలు అడ్డుకుంటే సహించేది లేదు...


మొదటిపేజీ తరువాయి

పదేళ్లలో చేసింది లేదు, మేము చేస్తుంటే ఓర్చుకోలేకపోతున్నారు. అర్హులను ఎంపిక చేసేందుకే గ్రామసభలు అని అన్నారు. కాంగ్రెస్ శ్రేణులకే పథకాలు అని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. అసలు లబ్ధిదారుల లిస్ట్ ఫైనల్ కూడా కాలేదు. ప్లాన్ ప్రకారం గ్రామసభలను అడ్డుకునే పనిలో గులాబీ శ్రేణులు ఉన్నారు. పేద ప్రజలకోసం రేషన్ కార్డులు, ఇండ్లు, పెన్షన్లు ఇస్తున్నాం. అబద్ధాలతో ప్రజలను రెచ్చగొట్టే వెదవలను కట్టేసి కొట్టండి అని అన్నారు. ఉద్యమాల పేరుతో కోట్లు కొల్లగొట్టి, ఇప్పుడు ప్రజలను రెచ్చగొడుతున్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇచ్చేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. జనవరి 26 నుండి మా పథకాలు అర్హులకు అందుతాయి. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీ చాప్టర్ క్లోజ్. పార్టీలో మిగిలిన నలుగురు మా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. బావా బామ్మర్దులు ఇద్దరు తలుపులు పెట్టుకొని ఇంట్లో కూర్చోవాల్సిందే అని అన్నారు. దున్నపోతుల్లా తిని బలిసిన నేతలు ఇప్పుడు లొల్లి చేస్తున్నారు. పేదల బతుకులు ఆగం చేసేలా ప్రవర్తిస్తే తోలు తీసి కట్టేస్తాం. బీఆర్ఎస్ హయంలో జరిగిన అక్రమాలు మా ప్రభుత్వంలో జరగవు. కాంగ్రెస్ కు మంచిపేరు వస్తుంటే గులాబీ పార్టీ ఓర్చుకోవట్లేదు. హద్దు మీరి ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోము.గ్రామ సభల్లో గొడవలు చేసేది బీఆర్ఎస్ నాయకుల తొత్తులు మాత్రమే. పేదలను అయోమయానికి గురి చేసి పబ్బం గడుపుతున్నారు. నాలుగు రోజులు ఆలస్యమైనా అసలైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తాం. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పోరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, మామిండ్ల రాజు, గుంటి శ్రీనివాస్, చీకటి శారద ఆనంద్, మానస రాంప్రసాద్, విజయలక్ష్మి సురేందర్, మాజీ కార్పొరేటర్లు నసీం జహాన్, తాడిశెట్టి విద్యాసాగర్, మహమ్మద్ అబుబాకర్, వీరగంటి రవీందర్, అనుబంధ సంఘాల అద్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, బంక సరళ, డాక్టర్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే ప్రజా క్షేత్రంలో తేల్చుకుందాం...

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన గ్రామ సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కానీ కార్యకర్తలు కానీ ఎలాంటి చొరవ తీసుకోకుండా అధికారుల సమక్షంలోనే అర్హులను గ్రామ ప్రజల సమక్షంలో ఎంపిక కార్యక్రమం చేపట్టారన్నారు.ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడిన మాటలకు సవాల్ గా దమ్ము ధైర్యం ఉంటే లక్షణ్ రావ్ నువ్వు బుట్టాయిగూడెం గ్రామానికి వచ్చి ప్రజల సమక్షంలో బహిరంగ చర్చ చేద్దామన్నారు.అనవసరంగా మాయమాటలతో అమాయక ప్రజలను రెచ్చగొట్టి ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ఘాటుగా హెచ్చరించారు.మీ బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏండ్ల పాలనలో ఒక్కరోజు కూడా, ఒక్కసారి అయిన గ్రామ సభ పెట్టిన దాకాలలు ఉన్నాయా చెప్పాలని ప్రశ్నించారు.ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలితాలు గ్రామ సభల ద్వారా నిరుపేదలకు అందిస్తుంటే ఓర్చుకోలేక ఇలాంటి నీచమైన పనులకు ఒడిగడుతున్నారని దుయ్యబట్టారు.ఉమ్మడి ఏటూరునాగారం మండలనికి నాయకత్వం వహించిన మీరు ఎన్ని డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చారో చెప్పాలనని ప్రశ్నించారు. కుమ్మరి నాగేశ్వరావు నాగయ్య అనే వ్యక్తిని బీజేపీ లో నుండి బిఆర్ఎస్ లో మీ సమక్షంలో జెండా కప్పి పార్టీలోకి చేర్చుకున్న మీరు అతని కుటుంబానికి ఏమి చేసారో చెప్పాలన్నారు.2010 లో ములుగు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్న సీతక్క హయాంలో నాగయ్య భార్య శాంత అంగన్వాడీ టీచర్ ఉద్యోగం,2 సంవత్సరాల క్రితం నాగయ్య సోదరుడు కుమ్మరి అరుణ్ కుమార్ భార్య కుమ్మరి రామాంజలి కి అంగన్వాడీ ఆయా గా ఉద్యోగం వచ్చిందన్న విషయం గుర్తించట్లేదా.. అని అన్నారు మీరు మీ పార్టీ కార్యకర్తలకు ఏమి చేసారో చెప్పాలి లక్ష్మణ్ రావుని ప్రశ్నించారు.నెల నెల జీతాలు ఇస్తూ మీ వెంట తిప్పుకుంటున్న మీ సోషల్ మీడియా వాళ్లను ఉసగొల్పి ఈ రోజు ఒక కార్యకర్త ను బలితీసుకుంటున్నారని ఆవేదన చెందారు.అతనికి ఏదేమైనా పూర్తి బాధ్యత వహించాలని అన్నారు.తప్పుడు మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని,ఖబర్దార్ లక్ష్మణ్ రావు గ్రామ ప్రజల మధ్యలోకి వచ్చి ప్రజాక్షేత్రంలో మాట్లాడలని సవాల్ విసిరారు.



### అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తాం.. క్షణికావేశానికి లోనుకావద్దన్న జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్..

బుట్టాయిగూడెం గ్రామంలో ప్రజా పరిపాలన భాగంగా నిర్వహించిన గ్రామ సభలో కుమ్మరి నాగయ్య క్షణికావేశంలో క్రిమి సంహారిక మందు తాగిన ఘటనపై జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టారు. ఈ ఘటనపై కన్నాయిగూడెం మండలం తహశీల్దార్, ఎంపీడీవో పత్రిక ప్రకటన విడుదల చేశారు.క్రిమి సంహారిక మందు సేవించిన కుమ్మరి నాగయ్య భార్య శాంతి అంగన్ టీచర్ గా విధులు బుట్టాయిగూడెంలో విధులు నిర్వహిస్తున్నదని, వారికి వ్యవసాయ భూములు కూడా కలిగి ఉన్నారని తెలియజేశారు..కానీ ఇందిరమ్మ నివాస గృహం కావాలని క్షణికావేశంలో పురుగుల మందును తాగాడని తెలిపారు.అక్కడ ఉన్న అధికారులు కూడా మరలా మీరు దరఖాస్తుల సమర్పించండి అని సమర్పించండని ,మీరు అర్హులు అయితే తప్పకుండా మీకు లబ్ధి చేరుస్తామని తెలిపారని,ఆయిన కూడా కుమ్మరి నాగయ్య ముందుగానే ప్రణాళికా ప్రకారంగా తన సంచిలో పురుగుల మందు డబ్బాను తీసుకొని, తనకు సంధించిన పేపర్లను చూపెడుతూ, అకస్మకంగా డబ్బాని తీసుకొని అధికారులను బెదిరించబోయి ఒకసారిగా నోట్లో పోసుకున్నారని పత్రిక ప్రకటనలో వివరించారు.వైద్య సదుపాయం కొరకు ఏటూరు నాగారం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగినది, అక్కడినుండి మెరుగైన వైద్య సదుపాయం కొరకు ములుగు గవర్నమెంట్ హాస్పిటల్ కు పంపించడం జరిగినది తెలిపారు.

నాగయ్య ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేద బడుగు బలహీన వర్గాలకు లబ్బి చేకూర్చే 4 పథకాలను చదివి వినిపించగా గ్రామ సభ చివరి ధశలో ఉదేశ్య పూర్వంగానే గ్రామ సభను తప్పుదోవ పట్టించుట కొరకు పురుగుల మందులను తాగడం జరిగినది అని స్థానికులు అందరూ కూడా చర్చించుకోవడం జరిగిందని,తనకు ఎవరో చెప్పినట్టుగా ప్రీ ప్లానింగ్ వ్యవహరించడం జరిగినదని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రామసభల్లో కాంగ్రెస్-బీఆర్ఎస్ డీ అంటే డీ

బచ్చన్నపేట, జనవరి 23 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలంలోని గ్రామసభలో కాంగ్రెస్, బిఆర్ఎస్పార్టీల నాయకులు డి అంటే డి అన్నట్టుగా ఒకరిపైనొకరు ఆరోపణలు చేసుకుంటు తగ్గేదిలేదన్నట్లు గ్రామసభలో వారి విధానం కనిపిస్తుంది. మండలంలోని బండనాగారం, చిన్నరామన్చర్ల, కోడవటూర్, రామచంద్రాపూర్, మన్సాన్పల్లి, గంగాపూర్, బోనకొల్లూర్, గ్రామాలలోనూ ప్రజాపాలన గ్రామసభలు జరిగాయి. ప్రభుత్వ పథకాలకు అర్హులను గుర్తించేందుకు గురువారం నిర్వహించిన గ్రామసభల్లో కొడవటూర్, ఇతర గ్రామాల్లోనూ నిరసనలు వెల్లువెత్తాయి.. గ్రామసభలలో పథకాల అమలుపై అధికారులు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలోను అర్హులపేర్లు జాబితాలో లేవని గ్రామసభలో ఆందోళన నిరసనలు వెల్లువెత్తాయి. అధికారులు ప్రసంగించే సమయంలో రైతుభరోసాలోను సాగురైతులకు రూ.12వేలు ఇస్తామనడం, అధికారంలోకి వచ్చాక ఇవ్వలేకపోవడం, కౌలురైతులకు భరోసా ఇవ్వడంలేదని, వృద్ధ దశకు వచ్చిన పింఛన్లు లేవని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ప్రక్రియలో పేర్లు లేకపోవడంపై ఆందోళనకు దిగారు. ఈ విషయంలో అధికారులు పేర్లు రానంత మాత్రాన అర్హులుగా లేరని కాదని, నమోదు చేసుకోవడంలోను నిరంతర ప్రక్రియనని, ఆయా గ్రామాలలో సంబంధిత అధికారులు, కాంగ్రెస్పార్టీ నాయకులు వెల్లడించారు. ప్రతిపక్ష నాయకుల ఆందోళన సరైంది కాదని, అర్హులందరికీ న్యాయం చేస్తామని, పలు గ్రామసభలలో చేర్యాల మార్కెట్ కి చైర్మన్ శ్వేత వెంకటచారి, మండలపార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, పలు గ్రామాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పలువురు వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రెండుపంటల రైతుభరోసా ఇవ్వలేదని, రుణమాఫీ కాలేదని, ఇప్పుడు ఇందిరమ్మఇండ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, నమోదు చేసుకుంటే పేర్లు రాలేదని, ఇంకెప్పుడు ఇస్తారని గ్రామస్తులు ఆగ్రహంవ్యక్తం చేశారు. దీంతో కాంగ్రెస్ నాయకులు కలుగ చేసుకోవడంతో రసభసాగా వాడివేడిగా గ్రామసభ జరిగింది. దీంతో సీఐ అబ్బయ్య, ఎస్ఐ ఎస్కే హమీద్, స్థానిక పోలీసులు ప్రత్యేక చొరవతీసుకొని ఆందోళనలు సద్దుమణిగించారు. మిగతా గ్రామాలలో అర్హుల జాబితా ప్రకటించకుండా సర్వేలోనిపేర్లు మాత్రమే తెలుపడంతో గ్రామసభలు సజావుగా జరిగాయని వెల్లడించారు .ఈ కార్యక్రమంలో అధికార పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజేపీ సిపిఎం, పార్టీలనాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాల మరమ్మత పనులు నాణ్యతతో చేపట్టాలి



చిల్పూర్, జనవరి 23 ప్రభాతవార్త :

పాఠశాల మరమ్మత్తు పనులను నాణ్యతతో చేపట్టాలని అదనపు కలెక్టర్ పింకేష్కుమార్ అధికారులను ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల, మల్కాపూర్, పల్లగుట్ట, చిల్పూర్లలో చేపడుతున్న పాఠశాల మరమత్తు పనులను సందర్శించి పరిశీలించారు.పనులునాణ్యతతో చేపట్టాలని అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. వరదతో దెబ్బతిన్న పాఠశాల పనులను చేపడుతున్నందున ఎటువంటి ఇబ్బందులు తలెత్త రాదని అధికారులకు సూచించారు.అదనపు కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్, ఎంఈఓ, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాఖలో క్వాలిటీ మేనేజర్పోస్ట్ కొరకు వాక్ఇన్ ఇంటర్వ్యూ

జనగామ టౌన్, జనవరి 23 ప్రభాతవార్త :

జిల్లా వైద్యఆరోగ్యశాఖలో ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన నేషనల్ హెల్త్ మిషన్ స్కీమ్లో క్వాలిటీ మేనేజర్ (1)పోస్టును వాకింగ్ ఇంటర్వ్యూ ద్వారా భర్తీ చేస్తున్నందున అర్హులైన అభ్యర్థులు హాజరు కావాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కావూరి మల్లికార్జునరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్యశాఖ కార్యాలయంలో ఈనెల 25వ తేదీ శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించే క్వాలిటీ మేనేజర్ పోస్ట్ కు 40వేలు వేతనం ఉంటుందని, మాస్టర్ ఇన్ హాస్పిటల్ మేనేజ్మెంట్, మాస్టర్స్ ఇన్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, మాస్టర్స్ డిగ్రీ ఇన్ హెల్త్కేర్ మేనేజ్మెంట్ అర్హతలతోపాటు కనీసం మూడు సంవత్సరాలు హాస్పిటల్ మేనేజ్మెంట్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, కంప్యూటర్పై పనిచేయగలగాలని, ఇంగ్లీష్ భాషలో వ్రాయడం, మాట్లాడడం వచ్చి ఉండాలని వైద్యాధికారి పేర్కొన్నారు.అర్హులైన అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో ఈనెల 25వ తేదీ శనివారం కలెక్టరేట్లోని వైద్యశాఖ అధికారి కార్యాలయంలో మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావలసిందిగా ప్రకటనలో కోరారు.

## కస్తూర్బా పాఠశాలను తనిఖీచేసిన జీసీడీవో

బచ్చన్నపేట, జనవరి 23 ప్రభాతవార్త :

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని విద్యాశాఖ జిసిడిఓ గౌసియా ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. గురువారం విద్యాశాఖ జిసిడిఓ గౌసియా తనిఖీలో భాగంగా కస్తూర్బాగాంధీ పాఠశాలలోని వంటగది పరిశీలించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వడ్డించే భోజనాల తయారీ విధానాన్ని వాటి నాణ్యతను వాటి రుచిని పరిశీలించారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థినులను ఉపాధ్యాయులను కస్తూర్బా పాఠశాలకు సంబంధించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బాగాంధీ ప్రిన్సిపల్ గీత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## బడా బాబులకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వం

*మరిపెడ,జనవరి23,ప్రభాతవార్త:*



బిజెపి కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో కార్పోరేట్ బడా బాబులకు 16.11లక్షల కోట్ల రూపాయలను మాఫీ చేసి బడా బాబులకు కొమ్ముకాస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య అన్నారు. గురువారం మండలంలోని గుండెపూడి గ్రామంలో సిపిఎం నాయకులు అల్లి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరుగగా వారు పాల్గొని మాట్లాడుతూ కార్పోరేట్లు బ్యాంకులో అప్పులు తీసుకొని వ్యాపారాలు చేసి దివాలా తీశారని వారిని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పేదలపై భారాలు మోపి మరింత దరిద్రంలోకి నెట్టివేశారని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి కుట్రపన్నుతూ ఎంపిలు, మంత్రులు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ కులాలు, మతాల మద్య విద్వేశాలు రేచ్చగొడుతున్నారన్నారు. ప్రజలు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి బిజెపి మతోన్మాద విధానాలను ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, , నాయకులు బాణాల రాజన్న, బోడపట్ల రాజశేఖర్, కార్యదర్శి షేక్ షరీఫ్, ఇమామ్ సాబ్, సురేష్, యామిని, నారాయణ, ఉప్పలయ్య, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కల్పించాలి

*మరిపెడ,జనవరి23,ప్రభాతవార్త:*




ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులకు ఉపాధిహామి కార్డు నిబందనలను తొలగించి భూమిలేని పేదలందరికి రూ.12వేల సాయం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాణాల రాజన్న డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని తాళ్ల ఊకల్ గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్భాటంగా తీసుకున్న ప్రజాపాలన ధరఖాస్తులో భూమిలేని వ్యవసాయ కార్మికులు ఎంతమంది ఉన్నారో బహిరంగ ప్రకటన చేయాలన్నారు. గ్రామ సభల్లో 30, 40మంది లబ్ధిదారును ప్రకటించే చర్యలకు స్వస్తి పలకాలని కోరారు. ప్రభుత్వం ఉపాధి హామి కార్డు పనిదినాలు లబ్ధిదారులను ప్రాతిపదికగా తీసుకోకపోవడం సరికాదన్నారు. లబ్ధిదారుల ఎంపికలో కూలీలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఒక్క జాబుకార్డు ఇవ్వలేదని పాతకార్డులో పిల్లల సంఖ్యను చేర్చలేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన హామిలను అమలుచేయకపోతే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గంధసిరి నగేష్, కొడగంటి సతీష్, సైదులు, వెంకన్న, లింగన్న, ఎల్లయ్య, లింగేష్, కిష్టయ్య, శ్రీరాములు, రామన్న, వెంకటమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్‌రెడ్డికి మాతృవియోగం

*మరిపెడ,జనవరి23,ప్రభాతవార్త:*



మండలంలోని బుర్హాన్‌పురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కాంట్రాక్టర్ నల్లు శ్రీకాంత్ రెడ్డికి మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి పద్మ(60) అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, ఐ అండ్ పిఆర్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బుర్హాన్‌పురంలో శ్రీకాంత్‌రెడ్డి ఇంట్లో పద్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి సొదరుడు నల్లు అశోక్‌రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మంత్రి వెంట ఇరిగేషన్ కార్పోరేషన్ ఛైర్మన్ ముచ్చా విజయ్ బాబు, జిల్లా డిసిసిబి ఛైర్మన్ తాల్లూరి బ్రహ్మయ్య, నూకల అభినవ్‌రెడ్డి, రాంలాల్, అంబరీష, నరేష్‌రెడ్డి, కళ్లెం జానరెడ్డి పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు అందజేస్తాం

**-మరిపెడ తహశీల్దారు సైదులు**

*మరిపెడ,జనవరి23,ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన గ్రామ సభలను అర్హులైన ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని మరిపెడ తహశీల్దారు దొడ్డారపు సైదులు కోరారు. గురువారం మండలంలోని గుర్రప్పతండాలో రైతు భరోసా, కొత్తరేషన్‌కార్డుల జారి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందే విధంగా మా వంతు కృషి చేస్తామన్నారు. గ్రామ సభల్లో అనర్హులకు అవకాశం లేదన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తామని అందులో ఎలాంటి సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ధి ఉత్సవాలను విజయవంతం చేయాలి

*కురవి,జనవరి23,ప్రభాతవార్త:*



ఈ నెల 25న మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో జరిగే సిపిఐ శతాబ్ధి ఉత్సవ సభను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాటి స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీల పోరాటాలు నిర్వహించి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడి అణగారిన వర్గాల హక్కుల సాధనకై నిరంతరం కృషిచేసిన పార్టీ సిపిఐ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కరణం రాజన్న, సమ్మయ్య, వెంకన్న, మల్లమ్మ, నాగమణి, వెంకటమ్మ, సరస్వతి, విజయ పాల్గొన్నారు.

## వెంకయ్య మరణం కాంగ్రెస్‌పార్టికి తీరని లోటు

*గార్ల, జనవరి23 ప్రభాతవార్త:*



మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గౌడసంఘం మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు పోలంపల్లి వెంకయ్య మరణం కాంగ్రెస్ పార్టికి తీరని లోటని మండల కాంగ్రెస్‌పార్టి అధ్యక్షులు ధనియాకుల రామారావు అన్నారు. పినిరెడ్డిగూడెం గ్రామంలో భౌతికదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. కొనూపిరి వరకు పార్టి నిబంధనలకు కట్టుబడి పార్టి బలోపేతానికి ఎంతగానో కృషి చేశారన్నారు. మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. భూక్య నాగేశ్వరరావు, మోహిన్, నాయకులు తదితరులున్నారు

## మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న గార్ల యూత్‌కాంగ్రెస్ నాయకులు

*గార్ల, జనవరి23 ప్రభాతవార్త:*

రాష్ట్ర రెవిన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని గార్లమండల యూత్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గురువారం గార్లమండల యూత్‌కాంగ్రెస్ నాయకుల ఆద్వర్యంలో సింగరేణి గెస్ట్‌హౌజ్‌లో మంత్రి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సన్మానించారు. అనంతరం రాష్ట్ర ఐసిడి ఛైర్మన్ మువ్వ విజయబాబును మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిఆపరు. యూత్‌కాంగ్రెస్ నాయకులు షేక్ యాకూబ్‌పాష, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అందనాల రాజీవ్, తదితరులున్నారు.



## సంక్షేమపథకాలను పారదర్శకంగా వర్తింపచేయాలి

*గార్ల, జనవరి23 ప్రభాతవార్త:*

రాజకీయ పార్టిలకు అతీతంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేయనున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికి వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని మండల పరిధి మద్దివంచ గ్రామశాఖ నాయకులు డిమాండ్ చేశారు. మద్దివంచ గ్రామపంచాయితీలో గ్రామసభలో పాల్గొన్న డిప్యూటి తహశీల్దార్ సుధాకర్ నాయక్, అధికారులకు నాయకుల ఆద్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ప్రతిఒక్కరికి ఇంధిరమ్మ ఆత్మీయభరోసా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. గ్రామసభలో తీసుకున్న ప్రతిధరఖాస్తులను క్షేత్రస్థాయిలో సర్వేచేసి అర్హులైన వారికే ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో గ్రామశాఖ కార్యదర్శి దూపాటి జనార్ధన్, రమేష్, కట్టెబోయిన భిక్షమయ్య, లావూద్య భీముడు, సక్రు, శ్రీను, పిచ్చయ్య, తదితరులున్నారు.

న్యూడెమక్రసి ఆద్వర్యంలో వినతిపత్రం అందించి డిమాండ్:

మండల పరిధి మద్దివంచ గ్రామంలోని గ్రామపంచాయితీ ఆవరణం జరుగుతున్న గ్రామసభలో పాల్గొన్న డిప్యూటి తహశీల్దార్ సుధాకర్ నాయక్‌కు న్యూడెమక్రసి ఆద్వర్యంలో వినతి పత్రం అందించి ప్రభుత్వం అమలు చేయనున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అర్హులైన లబ్దిదారులకు వర్తింప చేయాలని వారు డిమాండ్ చేశారు. నాయకులు, మాజిసర్పంచ్ కుషిని బాబురావు, గౌనిమల్లేషం, శ్రీరాములు, శ్రీను, భద్రయ్య, తదితరులు వినతికార్యక్రమంలో ఉన్నారు.

## సమసమాజ స్థాపనే లక్ష్యంగా పోరాటాలు

**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్**

*గార్ల, జనవరి23 ప్రభాతవార్త:*



అంతరాలు లేని సమసమాజ స్థాపనే లక్ష్యంగా భారతకమ్యూనిస్టు పార్టి పోరాటాలకు పిలుపునిచ్చిందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. మండల పరిధి మద్దివంచ గ్రామంలో గురువారం లావూద్య భీముడు అద్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రష్యావిప్లవ స్పూర్తితో 1926డిసెంబర్26న భారత కమ్యూనిస్టు ఆవిర్భవించిందని, ఆనాటి నుండి భూమి, భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం అలుపెరగని పోరాటాలు చేసిందన్నారు. వీరతెలంగాణ, సాయుధ పోరాటం ప్రపంచ ప్రఖ్యాతిని గాంచిన ఉద్యమమన్నారు. 100సంవత్సరాలు పూర్తిచేసుకున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సాయుధపోరాటా యోధుడు, మానుకోట సిపిఐ మాజీఎమ్మెల్యే తీగల సత్యనారాయణ విగ్రహ ఆవిష్కరణ ఉంటుందని, ఈనెల25న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభలో పార్టి శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల సహాయకార్యదర్శి రాగంర మేష్, శ్యాఖాకార్యదర్శి దూపాటి జనార్ధన్, కట్టెబోయిన భిక్షమయ్య, ఇల్లుటూరి వెంకన్న, పిచ్చయ్య, భీమ్లా, రమేష్, కృష్ణయ్య, భిక్షం, వెంకన్న, పుల్లయ్య, దాదేమియా, సక్రు, రమేష్, తదితరులున్నారు.

## స్కూలు రికార్డ్స్ లో పేరు మార్పిడి

పేరు వేదాన్ష ఒంటేరు నుండి దేవాన్ష వర్మ ఒంటేరు గా, పేరు సిరి సహస్ర ఒంటేరు నుండి భవిష్య వర్మ ఒంటేరు గా స్కూల్ రికార్డ్స్‌లో అవసర నిమిత్తం పేరు మార్పు చేయాలి. తండ్రి రవీందర్ ఒంటేరు తల్లి జ్యోత్స్న గ్రామం: చిన్నకోడపాక, మండలం: గోరుకొత్తపల్లి, జిల్లా: భూపాలపల్లి, రాష్ట్రం తెలంగాణ.




# ప్రధాన కూడల్లో రోడ్లు అధ్వాన్నాం

**రోడ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**ఎమ్మార్పీఎస్ మండల**

**అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ**

*మహదేవపూర్, జనవరి 23, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీపాద చౌక్ వద్ద రోడ్డు పరిస్థితి గుంతలు మయం ఉండి ప్రజలకు అసౌకర్యం ఉంటూ వచ్చిపోయే వాహనదారులు నానా ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కూడలిలో భారీ గుంతలు ఏర్పడి టు వీలర్ వాహనదారులు కింద పడిపోయి గాయాలైన పరిస్థితులు ఉన్నాయని, కార్లు, లారీలు ఎన్నో ఆ గుంతలో పడి వాహనాలు చెడి పోతున్నాయని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ పేర్కొన్నారు. ఇదే కాకుండా ప్రధాన రహదారులను ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని, ఇప్పటికైనా ప్రధాన రోడ్డుపై దృష్టి సారించి శ్రీపాద విగ్రహం మూల మలుపు దగ్గర గుంతలు పడకుండా శాశ్వత పరిష్కారం చూపించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, మరమ్మతులు చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు.



## ఆటల పోటీలను ప్రారంభించిన ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి

*మహాదేవపూర్, జనవరి 23, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో 26వ తేదీ రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహిస్తున్న ఆటల పోటీలను తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సమావేశంలో స్కూల్ యాజమాన్యంతో పాటు పిఎస్ సిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ, మాజీ ఎం పిటిసి ఆకుతోట సుధాకర్, సీనియర్ నాయకులు వామన్ రావు, రాఘవేంద్ర సోహెల్ తదిత రులు పాల్గొన్నారు.

## రైతు వేదిక వద్ద వివరాలు నమోదు చేసుకోవాలి

*కాటారం, జనవరి 23, ప్రభాతవార్త*

కాటారం విద్యుత్ వినియోగదారులు సోలార్ సర్వే భాగంగా ఇప్పటివరకు నమోదు చేసుకొని వారు అందరూ తమ యొక్క విద్యుత్ బిల్లు రశీదు, బ్యాంక్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ ఆధారాలు తీసుకవచ్చి నమోదు చేసుకోవాలని విద్యుత్ అధికారులు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున నమోదు చేసుకోని కాటారం గ్రామానికి చెందిన వినియోగదారులు రైతు వేదిక వద్దకు నేడు చేరుకొని వివరాలు అందజేయాలనీ కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ తెలిపారు.

## ప్రతి విద్యార్థికి అపార్ ఐడీ తప్పనిసరి

**మహాముత్తారంలో అపార్**

**వర్క్ షాప్ ను పరిశీలించిన**

**డీఈవో రాజేందర్**

*మహాముత్తారం, జనవరి 23, ప్రభాతవార్త*

దేశ పౌరులకు ఆధార్ కార్డు ఏవిధంగా ఉంటుందో, ప్రతి విద్యార్థికి అపార్(ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ఐడీ తప్పనిసరిగా ఉండాలని జిల్లా విద్యాధికారి (డీఈవో) ఎం రాజేందర్ అన్నారు. మహాముత్తారం మండలకేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాల మహాముత్తారం, దొబ్బలపాడు లో పీఎస్ , యుపీఎస్ , హై స్కూల్ ,కేజీబీవీ , ఆశ్రమ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన అపార్ వర్క్ షాప్ ను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ..అపార్ ఐడీ ద్వారా విద్యార్థుల డేటా నిర్వహణలో పారదర్శకతను పెంచడమే కాకుండా, విద్యా డేటాను ఒకేచోట నిల్వ చేస్తుందన్నారు. ప్రతి విద్యార్థికి ప్రత్యేక గుర్తింపు ఐడీ ఉండే విధంగా అన్ని పాఠశాలలు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇది పాఠశాలల నిర్వహణను సులభతరం చేయడంతో పాటు, విద్యార్థులకు భవిష్యత్ అవసరాలను అందించడంలో సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ అధికారి రాజగోపాల్, ఎంఈవో పి . సంజీవ రెడ్డి, ప్రిన్సిపాల్ రాజు , ఎంఐఎస్ కో ఆర్డినేటర్ రోజా , ఆపరేటర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

**పైరవీలు, ఆందోళనలు వద్దు ..**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ విభాగం**

**అధ్యక్షుడు దండు రమేష్**

*మల్హర్ రావు, జనవరి 23, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు దండు రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఎంపిక విషయంలో ప్రజలు ఎవరు,హైరానా పడాల్సిన అవసరం లేదు అని అదేవిధంగా ఎలాంటి పైరవీలు చేయవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారంటీల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న, చేయబోతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజాపాలన గ్రామ సభల్లో ఇంతకు ముందు దరఖాస్తు చేసుకొని వారు కూడా ఇప్పుడు నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చు.అని ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డ్స్, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలకు గ్రామసభల్లో అధికారులు వేరువేరుగా కౌంటర్లు ఏర్పాటు చేస్తారుఇంతకు ముందు దరఖాస్తు చేసుకొని ప్రజలు దరఖాస్తు చేసుకునే ఏర్పాట్లు చేసి మీరూ చేసుకున్న దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుని అర్హులైన వారిని అదే గ్రామ సభలో ఎంపిక చేయడం జరుగుతుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఎంపిక ప్రక్రియ నిరంతరం జరిగే ప్రక్రియ కాబట్టి అర్హులైన దరఖాస్తు దారులు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు అని ప్రజలేవరు మధ్య దళారులను ఆశ్రయించవద్దు మీరు నిజంగా అర్హులైతే తప్పకుండా మీకు ఆ పథకం వస్తుంది అని అన్నారు. కొందరు చేతకాని సన్నాసులు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు ప్రక్రియ విషయంలో అమాయక ప్రజలను గందరగోళానికి గురిచేసి గ్రామ సభల్లో గొడవ చేయాలని చూస్తున్నారు ఆ సన్నాసులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని దండు రమేష్ అన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

*భూపాలపల్లి టౌన్, జనవరి 23, ప్రభాతవార్త*



నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా భూపాల్ పల్లి జయశంకర్ జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీలో కాలనీవాసులతో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల్లో పాల్గొన్న డిఎస్పి సంపత్ రావు, సీఐ నరేష్ మరియు కాలని వాసులు దొంగల రాజేందర్ లు సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయుడని అన్నారు బ్రిటిష్ సైన్యంతో వీరోచితమైన పోరాటం చేసి తన పోరాట ప్రతిభను చాటారని అన్నారు. నేటి యువత సుభాష్ చంద్రబోస్ గారి చరిత్రను తెలుసుకొని దేశ సమాజాభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు. కాలని వాసులు ఆనరాజ్ అనిల్, పైనాలికిరణ్, చెక్క శంకర్ ,బోల్లపల్లి తిరుపతి, నరసింహ, తాండ్ర హరీష్, సంతోష్ వేణు, పాల్గొన్నారు.

## మల్లారంలో ప్రజాపాలన గ్రామసభ

*మల్హర్ రావు, జనవరి 23, ప్రభాతవార్త*



మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి బి. శ్రీజ ( మండల వ్యవసాయ అధికారిని) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులు కొరకు గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల జాబితాను గ్రామ సభలో చదివి వినిపించారు. అదేవిధంగా సభలో పాల్గొన్న ఎంపీడీవో శ్యాంసుందర్ మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డు కావలసిన వారు అప్లై చేసుకోవాలని, గతంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం అప్లై చేసుకోలేని వాళ్లు ఇప్పుడు మళ్లీ దరఖాస్తు పెట్టుకోగలరని తెలిపారు. పథకాల దరఖాస్తు నిరంతరంగా కొనసాగే ప్రక్రియ అని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి ఏపీవో గిరి హరీష్,పంచాయతీ కార్యదర్శి చెలకల రాజు యాదవ్, ఇన్చార్జ్ ఆర్ ఐ నరేష్ , ఏఈఓ శిరీష ,టెక్నికల్ అసిస్టెంట్ బి రమేష్, రికార్డ్ అసిస్టెంట్ మానస, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత,ఇందిరమ్మ కమిటీ సభ్యులు అవిరినేని రూపేష్ రావు, లింగన్నపేట శ్రీధర్, ముంజం శంకర్, రేవెల్లి భారతి, ముక్కన వేనా స్వరూప మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

*రేగొండ, జనవరి 23 ప్రభాతవార్త :*

ఇటీవల అనారోగ్యంతో చెందిన మృతుని కుటుంబాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. మండలంలోని కొత్తపల్లి బి గ్రామానికి చెందిన ఆకుల కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, హలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, జిల్లా నాయకులు పున్నం రవి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోయిల క్రాంతి, గ్రామ కమిటీ అధ్యక్షులు భూతం నరసయ్య, నాయకులు లింగంపల్లి రామారావు, భూతం రమేష్, మెరుగు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## కేయూలో ఘనంగా "పరాక్రమ్ దివస్"

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 23 ప్రభాతవార్త :*

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కేయూ శాఖ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి "పరాక్రమ్ దివస్" సందర్భంగా విశ్వవిద్యాలయ మొదటి గేటు నుండి రెండవ గేటు వరకు 2కే రన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు అతిథులుగా ప్రముఖ యువ వైద్యులు హృద్రోగ నిపుణులు డా.భగీరథ్, డా.మేఘన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం మాట్లాడుతూ "ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి తెల్లోడి గుండెల్లో నిద్రించి భారత మాత బానిస సంకెళ్ళను తెంచి భరత భూమికి స్వాతంత్ర్యాన్ని అందించినటువంటి నేతాజీ చిరస్మరణీయుడన్నారు. స్వాతంత్రోద్యమంలో "మీ రక్తాన్ని నాకు ఇవ్వండి నేను మీకు స్వతంత్రాన్ని




ఇస్తాను"అని పిలుపునిచ్చి నిద్రాణమై ఉన్న యువతలో స్ఫూర్తిని నింపి స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిన యోధుడు సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, నిమ్మల.రాజేశ్, హర్షవర్ధన్, అంబాలకిరణ్, ప్రశాంత్,పూజ, హరికృష్ణ, సుజిత్, శివ, ఈశ్వర్, సాయి ప్రియ, ఎలేంద్ర తదితర విద్యార్థి నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## హన్మకొండలో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణానికి స్థల పరిశీలన

*ప్రభాతవార్త సుబేదారి  జనవరి 22:*

హన్మకొండ జిల్లాలో ప్రతిపాదిత వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణానికి నేడు స్థల పరిశీలన జరిగింది. వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఆధ్వర్యంలో ఈ పరిశీలన జరిగింది. ఈ హాస్టల్ నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే అనుమతిని మంజూరు చేసింది. హన్మకొండ 57వ డివిజన్‌లోని ఐటిడీఏ కార్యాలయ ఆవరణలో ఈ స్థలాన్ని అధికారులతో కలిసి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ, హాస్టల్ నిర్మాణానికి స్థల అనుకూలత, ఇతర అంశాల పరిశీలనకు సర్వే నిర్వహించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అలాగే, హాస్టల్ నిర్మాణానికి అవసరమైన ప్రాథమిక అవసరాలను గుర్తించి, వాటి అమలుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆమె సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాలు చేసుకునే పేద మహిళలకు ఆర్థికంగా లబ్ది చేదోడుగా ఉండడమే కాకుండా భద్రత ఉంటుందన్నారు. మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం



కృషి చేస్తోందని, వారికి మెరుగైన మౌలిక వసతులను అందించడంలో ఎల్లప్పుడూ అంకితభావంతో పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రేమకళ , డీఈ ప్రశాంత్ , ఆర్డీఓ రమేష్ రాథోడ్, రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఈ.వి. శ్రీనివాస్ రావు, హన్మకొండ తహసీల్దార్ శ్రీపాల్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులు అందజేస్తా

*ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రభాతవార్తా సుబేదారి:*

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డ్ పథకాల వివరాలు డివిజన్ లో ప్రజలకు తెలియచేసి కొత్తగా ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డ్ లో పేర్లు రాణి వారు దరఖాస్తు చేసుకోవదానికి ఈ వార్డ్ సభను ఏర్పాటు చేయడం జరిగిందని హన్మకొండ 60 వ డివిజన్ టీచర్స్ కాలని కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన వార్డ్ సభలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం దగ్గర ఉన్న వివరాల ఆధారంగా రేషన్ కార్డ్ లేని నిరుపేదలను గుర్తించి అర్హులైన నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణి చేయడం జరుగుతుంది. అర్హులైన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు ఇది నిరంతర ప్రక్రిఅర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి. వార్డ్ సభ అనంతరం కొత్తగా ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇవ్వదలుచుకుంటే ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తారు. ఇల్లు కట్టుకునేనేదుకు స్థలం ఉన్న వారిది ఒక జాబితాగా స్థలం ప్లేని వారిది రెండవ జాబిత తయారు చేయడం జరిగిండి. ప్రజాపాలనాలో దరఖాస్తు



చేయని వారు చేసిన కూడా ఈ జాబితాలో పేరు లేని వారు మున్సిపాల కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అనుకోటి పున్నం, మాజీ కార్పొరేటర్ ఏ. నాగరాజు, బుస్స నవీన్, ఏం. కమల్, ఏం.డి. సాదిక్, బోడ ప్రసాద్, ఏం.డి. అక్మల్,జే. శ్రీనివాస్, ఏం. శేఖర్, టి. శేషు తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేటుకు ఆర్టీసీ డిపోల నిర్వహణ అంటూ కొన్ని పత్రికలలో వచ్చిన వార్తను ఖండించిన ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్

*ప్రభాతవార్త బాలసముద్రం*

:ఇటీవల కొన్ని పత్రికలలో ప్రైవేటుకు ఆర్టీసీ డిపోల నిర్వహణ అంటూ వచ్చిన వార్తను ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఖండించారు. వరంగల్ టు డిపోలో బస్సులు నిర్వహణ తో పాటు డిపో నిర్వహణ జేబీఎం సంస్థ కు అప్పజెప్తున్నారన్న మాటలో వాస్తవం లేదని అన్నారు. వరంగల్ టు డిపోలో ఎలక్ట్రికల్ బస్సులు వచ్చిన మాట వాస్తవమే అని, అయితే కొంతమంది డ్రైవర్లు ఎలక్ట్రికల్ బస్సుల కారణంగా డిపోలో మిగులుతున్నారని వారిని వారు కోరుకున్న డిపోలలో అడ్జస్ట్ చేస్తున్నామని అన్నారు. అంతేకానీ వరంగల్ టు డిపో ను ప్రైవేట్ వారికి



అప్పగిస్తున్నట్లు పత్రికల్లో వచ్చిన వార్తలు వాస్తవం లేదని, వరంగల్ టు డిపోలో ఎలక్ట్రికల్ బస్సులతో పాటు ఆర్టీసీ డీజిల్ బస్సులు కూడా ఉన్నాయని, అంతేకాక మెకానిక్ సిబ్బంది, ఆఫీస్ ఇబ్బంది, సూపర్వైజర్లు ఇంకా అనేకమంది ఉద్యోగులు ఈ డిపోలో ఉన్నారని , కాబట్టి ఉద్యోగులు ఎక్కడికి వెళ్లరని ముఖ్యంగా ఎలక్ట్రికల్ బస్సులకు కండక్టర్ లను వినియోగిస్తున్నామని ఇంకా కొంతమంది కండక్టర్లు అవసరం ఉందని, కాబట్టి వరంగల్ టు డిపో ను ప్రైవేటు వారికి అప్పగించే ప్రసక్తేలేదని, అటువంటి వార్తలను ఎవరు నమ్మవద్దని ఒక ప్రకటనలో తెలియజేశారు.

### హనుమకొండ ఆర్టీసీ డిస్పెన్సరీలో గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ప్రోగ్రాంముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్టీసీ రీజినల్ మేనేజర్.

ప్రభాతవార్త బాలసముద్రం :ఆర్టీసీ హనుమకొండ డిస్పెన్సరీలో రీజియన్ లోని 9 డిపోల ఆర్టీసీ ఉద్యోగుల స్పౌస్ లకు బుధవారం గ్రాండ్ హెల్త్ చాలెంజ్ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్టీసీ వరంగల్ రీజనల్ మేనేజర్ డి . విజయభాను ముఖ్య అతిథిగా పాల్గొని ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబ సభ్యులతో మాట్లాడి హెల్త్ పరంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్నా హనుమకొండ ఆర్టీసీ డిస్పెన్సరీలో చూపించుకోవాలని, మీరు ఆరోగ్యంగా ఉంటే ఉద్యోగుల ఆరోగ్యం బాగునట్లేనని అన్నారు

## ఉద్యోగుల క్రీడాపోటీలు ప్రారంభించిన వీసి ప్రతాప్‌రెడ్డి

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 23 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర ఉద్యోగుల క్రీడలను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి విశ్వవిద్యాలయ క్రీడాప్రాంగణంలో ప్రారంభించారు, క్రికెట్, వాలీబాల్, టెన్నికయాట్ జరుగుతాయిఅని, విజేతలకు రిపబ్లిక్‌డే నాడు బహుమతి ప్రధానం ఉంటుందని, మహిళా టెన్నికయాట్‌ను రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ప్రారంభించారు.

## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఘనంగా నేతాజి జయంతి వేడుకలు

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 23 ప్రభాతవార్త :*




అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హనుమకొండ శాఖ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా మహనీయులను ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని మీరు మీ రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వతంత్రాన్ని ఇస్తానన్న మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ యువత అందరూ కూడా వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రవణ్ కుమార్, కాలేజీ ప్రెసిడెంట్ రాహుల్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## పడకేసిన పారిశుధ్యంచెత్తాచెదారంతో నిండిన మురుగు కాల్వలు

### రోడ్ల పక్కన ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలుఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజలు

*(పరకాల ప్రభాతవార్త )*

పరకాల పట్టణంలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో సమస్యగా మారింది. పట్టణంలోని బస్టాండ్ నుంచి జయ దియేటర్, సివిల్ హాస్పిటల్ రోడ్డులో మురుగు కాల్వలు శుభ్రం చేయక



చెత్తాచెదారం పేరుకుపోయింది. కాల్వలు ప్లాస్టిక్ బాటిల్స్, కవర్స్‌తో నిండి దుర్గంధం వెదజల్లుతోంది. ఈ విషయంపై మున్సిపల్ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరకాలలో పలు వార్డుల్లో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి ఇబ్బందికరంగా మారాయి. పిచ్చి మొక్కల మధ్య పాములు, ఇతర విషకీటకాలు సంచరిస్తున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వార్డుల్లో చెత్త సేకరణకు మున్సిపల్ వాహనాలు నిత్యం రాక ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. చెత్తకుప్పల వద్ద కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. పట్టణంలో బంధం రోడ్డులో చెత్త కుప్పలు ఏర్పాటు చేయడంతో వాహనదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై ఇరువైపులా చెత్త ప్రత్యక్షమైన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిసిన మున్సిపల్ అధికారులకు మాత్రం అవేమీ పట్టవు. ఎందుకంటే మాకే సంబంధంలే అనే విధంగా వాళ్ళు వ్యవహారిస్తున్న తీరు స్పష్టంగా అర్థం అవుతుంది. ఇప్పటికైనా అధికారులు మేల్కొని చెత్తని ఎప్పటికప్పుడు తొలగించి పట్టణ ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడాలని కోరుకుంటున్నారు.

# క్షణికావేశానికి లోను కాకూడదు అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తాం

### ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

**ములుగు, జనవరి 23, ప్రభాతవార్త :** బుట్టాయిగూడెం గ్రామంలో ప్రజా పరిపాలన భాగంగా ఈరోజు గ్రామసభ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా శ్రీ కుమ్మరి నాగయ్య తండ్రి బక్కయ్య గారు క్లనిక ఆవేశంలో క్రిమి సంహారిక మందులను తాగడం జరిగినది. ఇట్టి విషయంలో వారి గురించి విచారణ చేయగా, గారి కుటుంబంలో తన భార్య అయినా శ్రీమతి శాంతి గారు అంగన్ బడిటీచర్ గా విధులు బుట్టాయిగూడెంలో నిర్వహించడం జరుగుతుంది. తనకి వ్యవసాయ భూములు కూడా కలిగి ఉన్నాడు. కానీ ఇందిరమ్మ నివాస గృహం కావాలని శనిక ఆవేశంలో పురుగులా మందును తాగడం జరిగినది. అక్కడ ఉన్న అధికారులు కూడా మరలా మరలా మీరు అర్జీని సమర్పించండి. మీరు అర్హులు అయితే తప్పకుండా మీకు లబ్ధి చేరుస్తామని చెప్పడం జరిగినది. ఆయిన కూడా శ్రీ కుమ్మరి నాగయ్య గారు ముందుగానే ప్రణాళికా ప్రకారం గా తన సంచిలో పురుగుల మందు డబ్బాను తీసుకొని, తనుకు సంధించిన పేపర్లును చూపెడుతూ, అకస్మకంగా డబ్బాని తీసుకొని అధికారులను బెదిరించ పోయి ఒకసారిగా నోట్లో పోసుకోవడం జరిగినది. వైద్య సదుపాయం కొరకు ఎటునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి



పంపిం చడం జరిగినది, మెరుగైన వైద్య సదుపాయం కొరకు ములుగు గవర్నమెంట్ హాస్పిటల్ కు పంపించడం జరిగినది శ్రీ కుమ్మరి నాగయ్య తండ్రి బక్కయ్య గారు ప్రభుత్వం ప్రతిష్ట ఆత్మకాంగా చెప్పేట్టిన పేద బడుగు బలహీన వర్గాలకు లబ్బి చేకూర్చే (4) పథకాలను చధివి వినిపించగ గ్రామ సభ చివరి ధశలో కార్యక్రమంని ఉదేశ్య పూర్వంగానే గ్రామ సభను తప్పుదోవ పట్టించుట కొరకు పురుగుల మందులను తాగడం జరిగినది అని స్థానికులు అందరూ కూడా చర్చించుకోవడం జరిగింది తనకు ఎవరో చెప్పినట్టుగా ప్రీ ప్లానింగ్ వ్యవహరించడం జరిగినది.

# భూమిలేని పేదలందరినీ అర్హులుగా గ్రామసభలలోనే ప్రకటించాలి

**వెంకటాపురం అర్బన్: ప్రభాతవార్త:**

డబల్ బెడ్ రూమ్ ఇళ్లకే.. ఇందిరమ్మ ఇల్లు...!జాబ్ కార్డు, 20 రోజుల పని దినాల నిబంధనలను తొలగించాలి...గ్యానం వాసు దిశిలీ మండల కార్యదర్శిభూమిలేని నిరుపేదలందరినీ అర్హులుగా ప్రజాపాలన గ్రామసభలలోని ప్రకటించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం నాడు బీసీ మరి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో ఆయన పాల్గొని ప్రజల సమస్యలపై అధికారులను నిలదీశారు ఇందిరమ్మ ఇంటి సర్వే అధికారులు అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై అర్హులైన వారిని సెలెక్ట్ చేయకుండా వారికి నచ్చిన వారి పేర్లను గ్రామసభలో ప్రకటించటంతో సిపిఎం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారుఇందిరమ్మ భరోసా లబ్ధిదారులకు కచ్చితంగా ఉపాధి హామీ జాబ్ కార్డు 20 రోజులు పని దినాలు ఉండాలనే నిబంధనలను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు కేవలం 202324 సంవత్సరాలలో ఉపాధి పనిని చేసిన వారి పేర్లను ఇందిరమ్మ భరోసా లబ్ధిదారుల కింద ప్రకటిస్తే మండలంలోని మిగతా పేదల పరిస్థితి ఏమిటి అంటూ అధికారులను ప్రశ్నించారుగ్రామసభలలో 20 నుండి 30 మందిని మాత్రమే లబ్ధిదారులను ప్రకటించే చర్యలకు స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు పనిచేయడానికి సిద్ధంగా ఉన్న సగం మందికి పైగా



ప్రభుత్వం పని చూపించగా పోయిందని చేసిన పనులకు కూలి డబ్బులు ఇవ్వడానికి నెలలు తరబడి ఉన్న పరిస్థితి కూలీలు చూశారని ఆయన విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధి కార్డు పని దినాలను లబ్ధిదారులకు క్రైటీరియాగా తీసుకోవడం అంటే పేదల సంఖ్యని కుదించడమే అని విమర్శించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కట్ల నరసింహాచారి, పిఎసిఎస్ మండల ఉపాధ్యక్షుడు చిట్టెం ఆదినారాయణ మండల నాయకులు సాధనపల్లి దేవి, సుహాసిని, కట్ట మహేశ్వరరావు గుండమల్లసాగర్ తదితరులు పాల్గొన్నారు

# అగ్రిమా సీడ్స్ ఝాన్సీ501 క్షేత్ర ప్రదర్శన..

### తెగుళ్లను తట్టుకునే అగ్రిమా సీడ్స్ ఝాన్సీ 501 సంకరజాతి మిరప రకం

### అగ్రిమా సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మైసూర్ జియం ప్రభాకర్ రెడ్డి.







**ములుగు జిల్లా ప్రభాతవార్త,**అగ్రిమా సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మైసూర్ కంపెనీ ఝాన్సీ 501 సంకరజాతి మిరప విత్తన పంట క్షేత్ర ప్రదర్శనను మంగపేట మండలంలోని కత్తిగూడెం, పినపాక మండలంలోని వీరాపురం సరిహద్దులలో ఉన్న అండెం.విజయ్ కుమార్,అండెం.నాగిరెడ్డి రైతుల వ్యవసాయ క్షేత్రంలో కంపెనీ ఆధ్వర్యంలో ప్రదర్శన చేపట్టారు. సుమారు 300 మంది రైతులు అగ్రిమా సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మైసూర్ కంపెనీ ఝాన్సీ 501 సంకరజాతి మిరప పంట క్షేత్ర ప్రదర్శనలో పంట దిగుబడి, తెగుళ్ల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కంపెనీ జియం ప్రభాకర్ రెడ్డి రైతులతో మాట్లాడుతూ అగ్రిమా సీడ్స్ వారి ఝాన్సీ 501 సంకరజాతి మిరప విత్తనం వేయడం ద్వారా పంటలో పలు రకాల తెగుళ్లను తట్టుకునే శక్తి ఉండి తద్వారా ఎకరాకు 30 నుండి 40 క్వింటాల దిగుబడి పొందవచ్చుని చివరి కొమ్మ వరకు కాయలు ఉండడం ఝాన్సీ 501 విత్తనానికి ప్రత్యేకత అని రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అగ్రిమా జనటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ జనరల్ మేనేజర్ ప్రభాకర్ రెడ్డి, సేల్స్ ఆఫీసర్ గోపి,కిరణ్, డిస్ట్రిబ్యూటర్ శ్రీ వెంకటేశ్వర ఎంటర్ప్రైజెస్ యాజమాన్యం బత్తుల నందకుమార్, బత్తుల ప్రణీత్, మంగపేట మండలం, పినపాక మండల రైతులు పాల్గొన్నారు.


# నేడే మినిజాతర పై మంత్రులు సమీక్ష

### ఆయాశాఖల అధికారులకు ఆదేశాలు

### ఏజెన్సి పర్యటనలో బ్లాక్ బెర్రీ పనులు ఓపనింగ్

### పస్రానుంచి తాడ్వాయి రోడ్డు పరశీలన

**తాడ్వాయి ప్రభాతవార్త (23జనవరి)** మినిజాతర సమీపిస్తుంది. పనుల పైఅధికారులు నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారు. నేడుమండలంలోని మేడారాన్ని, ఇద్దరు మంత్రులు దేవాదాయ ధర్మాదాయ, పర్యాటక శాఖల మంత్రి కొండసురేఖ, గిరిజన శిశు సంక్షేమ శాఖమంత్రి సీతక్క సందర్శించనున్నారు. ఐటిడిఏ క్యాంపుకార్యాలయంలోజాతరపనులు ఇంకా కార్యరూపం దాల్చలేదు నిధులను ముందుగానె మంజూరి చేసినప్పుటికి, ఈనిర్లక్షం,ఎందు కొ నేడు నిర్వహించే,సమీక్షలో వెల్లడి కానుంది .తొమ్మిది శాఖల అధికారులతో సమీక్షను నిర్వహించనున్నారు. మినిజాతర సమీపించడంతో భక్తులు బాగాపెరుగుతున్నారు. సౌకర్యాలు లేకఇబ్బందులు పడుతున్నారు. ఈక్రమంలో అధికారులకు పనులపై మంత్రులు దిశ నిర్దేశ చూపనున్నారు. ఇదిలా ఉండగా తాడ్వాయి సమీపంలోని పర్యాటక శాఖ అధికారులు అడవిలో ఏర్పాటు చేసిన బ్లాక్ బెర్రీని మంత్రి, సీతక్క, అటవీ, పర్యాటక మంత్రి కొండాసురేఖ, కలెక్టర్ దివాకర్ టి ఎస్ ఐటిడీఏ పీ ఓ , ,డి,ఎఫ్ ఓ,,జిల్లా ఎస్పి శబరీష్ సందర్సిస్తారు. పనులు పూర్తయినవి. వాటిని పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చారు. ఓపనింగు చేస్తారు. పారెస్టుపై అధికారులు రానున్నారు.ఇదిలా కొండాసురేఖ మేడారం రావడం ప్రథమంగా సందర్సిస్తున్నారు.



# ములుగు వార్త

## ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

*ములుగు, జనవరి 23, ప్రభాతవార్త :*



ములుగు ప్రధాన ఆసుపత్రి మీటింగ్ హాల్లో, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, మరియు మహబుబబాద్ జిల్లాల ఐ. సి. టి. సి కౌన్సిలర్లుకు, లింకు వర్కర్లకు మరియు ఎన్జీవోస్ లలో పనిచేస్తున్న సిబ్బంది సమీక్ష సమావేశం జరిగింది. సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు మాట్లాడుతూ, హై రిస్క్ ప్రాంతాలలో , అవగాహన కార్యక్రమాల ద్వారా హెచ్ఐవి మరియు ఎయిడ్స్ పట్ల ప్రజలను చైతన్యపరచాలని సిబ్బందిని కోరారు. ఎయిడ్స్ వ్యాధి కలిగిన వారు ఏఆర్టి మందులను రెగ్యులర్గా వాడుతున్నారా లేదా చూడాలని సిబ్బందికి సూచించారు. ఎయిడ్స్, హెచ్ఐవి వ్యాధి ఏమిటి, అది ఎట్లా వ్యాపిస్తుంది, దానికి గల ట్రీట్మెంట్ పై సిబ్బంది నాలెడ్జ్ ను పెంచుకోవాలని అప్పుడే ప్రజలకు అవగాహన కల్పించవచ్చునని సిబ్బందికి తెలిపారు. హెచ్ఐవి ఎయిడ్స్ ను నిరోధించడానికి తీసుకోవలసిన ప్రివెంటివ్ మెజర్స్ మీద ఎక్కువ ఫోకస్ పెట్టాలని సిబ్బందికి తెలిపారు. ఎయిడ్స్ హెచ్ఐవి వ్యాధి వ్యాప్తికి ప్రభుత్వము మరియు ఎన్జీవోస్ కలిసికట్టుగా పనిచేస్తేనే హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిని అరికట్టవచ్చునని చెప్పారు. అతిథిగా విచ్చేసిన, జిల్లా ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ .జగదీశ్వర్ మాట్లాడుతూ ,గర్భిణీ స్త్రీలకు మరియు గర్భినే తరులకు స్క్రీనింగ్ పరీక్షలు ఎక్కువ సంఖ్యలో చేయాలని, అటు తరువాత సోచ్ పోర్టల్ నమోదు చేయాలని, సిబ్బంది పని సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ కంట్రోల్, టిబి నియంత్రణ మరియు కీటకజనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్. చంద్రకాంత్ , ఇంచార్జ్ డెమో సంపత్, జ్యోతి ,సారయ్య, సాయి, మరియు ములుగు జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల దిశా సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యాలను ప్రదర్శించాలి

### ప్రతి విద్యార్థికి విద్యతో పాటు క్రీడలు తప్పనిసరి

### ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కమిటీ చైర్మన్

### కాకపోతుల యాదగిరి గౌడ్



**ములుగు, జనవరి 23, ప్రభాతవార్త :** విద్యార్థులు క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని లక్ష్మీదేవి పేట ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కమిటీ చైర్మన్, సమైక్య గ్రామీణ గ్రంథాలయం మాజీ చైర్మన్ కారూపోతుల యాదగిరి అన్నారు. లక్ష్మీదేవి పేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రిపబ్లిక్ డే సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు సూత్రాల రవి ఆధ్వర్యంలో గురువారం క్రీడలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోతుల యాదగిరి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు అవసరమని అన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యం పేర్లతో పాటు మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ దీప్తి పాఠశాల ఉపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, సాంబయ్య, సోనాలిక శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి

**గోవిందరావుపేట ప్రభాతవార్త** ప్రభుత్వం ఇచ్చే పథకాలను ప్రజలందరు సద్వినిగం చేసు కోవాలని, పసర ప్రజాపాలన గ్రామసభలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి అన్నారు. గురువారం పసర గ్రామ పంచాయితీ ఆవరణంలో గ్రామ కార్యదర్శి ఇంచార్జ్ శ్వేత సమక్షంలో ప్రజా పాలన గ్రామ సభ సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గోవిందరావుపేట మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి విచ్చేసి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అనంతరం ఎల్లారెడ్డి, మాట్లాడుతూ, ప్రజా పాలనలో ప్రజలందరినీ భాగస్వాములు చేసి ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకం నిజమైన అర్హులకు చేరాలని ఇంటింటి సర్వే నిర్వహించారు. అని అన్నారు. కులలన్నిటికి జనాభా దామాషా ప్రకారం సమంగా పథకాలు అందేలా కుల ఘనన నిర్వహించిన మొట్ట మొదటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. గత సంవత్సరం డిసెంబర్ 9 తల్లి సోనియమ్మ జన్మదినం సందర్భంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల



వరకు ఉచిత వైద్యం అందిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అలాగే గత సంవత్సరం ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భముగా దేశంలోనే ఏ పార్టీ చేయని రైతు పంట రుణమాఫీ రెండు లక్షల రూపాయలు మాఫీ చేస్తూ దేశానికే దిక్సూచిగా మారింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ఉద్యోగ నోటిఫికేషన్లు వేసి ఇప్పటికే 53000 ఉద్యోగాలు భర్తీ చేశాయి అని అన్నారు. ఇంకా గ్రూప్స్, మెడికల్ సంబంధిత ఉద్యోగాలు భర్తీ చేస్తే ఇంకా ఇరవై వేల ఉద్యోగాలు వచ్చే నెల వరకు భర్తీ చేసే అవకాశం ఉందని, బి.ఆర్.ఎస్. పార్టీ గత పదేండ్ల పాలనలో లక్ష ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ, ప్రజా సంక్షేమాలతో దేశంలోనే సుపరిపాలన అందిస్తున్న ఏకైక పార్టీ అని అన్నారు. అలాగే వచ్చే గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు పెట్టుబడి సహాయం కోసం ఏడాదికి ఎకరానికి 12000/ రూపాయలు అందిస్తూ రైతు భరోసా, మొట్ట మొదటి సారి భూమిలేని నిరుపేదలకు కూడా ఏడాదికి 12000/ రూపాయలు అందిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు పంపిణీ, అలాగే ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక కోసం గ్రామాల్లో గ్రామ సభలు జరుగుతున్నాయని, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకం వస్తుంది అని అన్నారు. పదేండ్లు బి.ఆర్.ఎస్.పార్టీ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ అని అన్నారు. గోవిందరావుపేట మండలంలోని పసర గ్రామం మండలంలోనే అత్యధిక జనాభా కలిగిన గ్రామం అని, ప్రజా పాలన గ్రామ సభ చాలా ప్రశాంతంగా నిర్వహించిన అధికారులకు, సంయమనం పాటించి శ్రద్ధగా అధికారులు చెప్పిన ప్రతి మాటను అవగాహన చేసుకుని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ సంబంధిత అధికారులు, మండల మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రసా బసాగా పసర గ్రామసభ

ఆత్మీయ భరోసా పై నిలదీసిన ప్రజలు

!వంద రోజులు పనిచేసిన ఆత్మీయ భరోసా కు నోసుకోలేదా ?

ప్రజలు ఆందోళన..

శాపనార్థాల తో అట్టుడికిన గ్రామసభ.

**గోవిందరావుపేట, ప్రభాతవార్త** ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా పేరుతో ప్రభుత్వం ఏర్పాటుచేసిన పసర ప్రజా పాలన గ్రామసభ రసా బసగా మారింది . గురువారం పసర గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్వేత అధ్యక్షతన ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు . ఈ సభకు ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో జోహార్ రెడ్డి హాజరైనారు ఈ సభకు వేలాది మంది ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో జవహర్ రెడ్డి వివిధ పథకాల కు సంబంధించిన లిస్టులు చదువుతుండగా ప్రజలు అడ్డుకున్నారు. ప్రజా పాలనలో గ్రామసభ తుది నిర్ణయం అని అన్నారు. ఆత్మీయ భరోసా పేరుతో 2000 మంది ఉపాధి హామీ పని చేస్తే కేవలం 115 మందికి మాత్రమే ఎలా ఇస్తారని నిలదీశారు. ఇందులో ఇద్దరు చనిపోయిన వారికి రావడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వంద రోజులు పని చేసిన వారికి కూడా ఆత్మీయ భరోసా రాలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఒక దశలో సభ వేదికపైకి దూసుకు వెళ్లి మహిళలు శాపనార్థాలు పెట్టారు. కష్టపడ్డ వారికి ఆత్మీయ భరోసా అందడం లేదని కొంతమంది దళారుల చేతుల్లోకి ఆత్మీయ భరోసా వెళుతుందని ధ్వజమెత్తారు. ఎవరికోసం ఈ ప్రజా పాలన అని నిలదీశారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో భూమి ఉన్నవారు లేనివారు అని విభజన చేసి ఏ ఒక్కరికి ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేయక పోవడం పట్ల ఆగ్రహం వెలిబుచ్చారు. ప్రభుత్వం రైతు భరోసా పేరుతో పెట్టిన పథకాన్ని ఎకరాకు 12 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించారు. కానీ సాగులో ఉన్న పట్టాలు రాని వారి పరిస్థితి ఏంటని పలువురు రైతులు ప్రశ్నించారు. పసర నాగారం శివారులో 109 సర్వే నెంబర్ లో ఉన్న 10 ఎకరాల భూమి సాగులో లేదని నిరుపేదలు అందులో ఇల్లు నిర్మించుకొని జీవిస్తున్నారని అందుకోసం రైతు భరోసా రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు . పక్కనే సాగులో ఉన్న 30 ఎకరాల భూమి సన్న చిన్న కారు రైతులు సాగులో ఉన్న పుల్యాల వసంత పేరుతో అక్రమ పట్టా పొందారని వారి రైతు భరోసా వెంటనే రద్దుచేసి రైతులకు భూమిపై హక్కు కల్పించాలని రైతులు గ్రామసభలో ఆందోళన చేశారు. వెంటనే అధికారులు జోక్యం చేసుకొని రైతు భరోసా రద్దు చేస్తామని తీర్మానం గ్రామ సభ లో చేశారు. ప్రభుత్వ ప్రజా పాలన గ్రామసభ నిర్వ హణకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేసిన ప్రజలు తమకు రావాల్సిన వాటికోసం నిలదీయడం ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సృజన్ కుమార్. సిఐ రవీందర్ ఎస్సై కమలాకర్ వ్యవసాయ శాఖ అధికారి దాదా సింగ్, పిఏసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, ఎంపీ ఓ పూనం శరత్ ఆర్ ఐ రాజేందర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలు గ్రామ సభల ద్వారా పార దర్శకంగా నిర్వహించాలి ... సిపిఎం డిమాండ్ అధికారులు ప్రభుత్వ పథకాలను గ్రామసభల ద్వారా పారదర్శకంగా అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిల చిట్టిబాబు మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆదిరెడ్డి గొంది రాజేష్ లు డిమాండ్ చేశారు .లేనట్లయితే తమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ చేరేవరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# రసభాసగా గ్రామసభ..

అధికారులను నిలదీసిన గ్రామస్తులు..

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని హామీ ఇచ్చిన అధికారులు..

**ఏటూరునాగారం రూరల్, జనవరి 23, ప్రభాతవార్త :** మండలంలోని రామన్నగూడెం గ్రామంలో గ్రామ సభ సజావుగా మొదలైనప్పటికి రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డ్ లు, సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందిస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ అధికారులు మాత్రం రైతు ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్ల పేర్లలో అధికారులు అర్హులైన వారికి కాకుండా అనర్హుల పేర్లను ఎంపిక చేయడం పట్ల ప్రజలు నిరసన వ్యక్తం చేసి అధికారులను నిలదీశారు. ఎపిడిఓ రాజ్యలక్ష్మి, గ్రామ కార్యదర్శి మారేపల్లి జ్యోతి, సభలో ప్రజలందరికీ నచ్చ చెప్పి అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని గ్రామ సభను సజావుగా నడిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రాజ్యలక్ష్మి, గ్రామ కార్యదర్శి మరేపల్లి జ్యోతి, గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.



# ఏటూరునాగారం వార్త

## సిపిఎం 4వ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

సిపిఎం రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయండి...




**ఏటూరునాగారం రూరల్, జనవరి 23, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి దావూద్, మండల కార్యదర్శి చిటమట రమేష్ లు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి పేద,.మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతూ నడ్డి విరుస్తుందన్నారు. ఇదే కాకుండా అనేక సంవత్సరాలుగా ఈ లౌకిక దేశంలో రామ్ రహీం రాబర్ట్ అనే మతాల మధ్యన తేడా లేకుండా అన్నదమ్ముల భావంతో ఉన్న ప్రజల మధ్యన మతోన్మాద చిమ్చు పెడుతూ రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తూ రాజ్యాంగాన్ని రద్దుచేసి మనుధర్మాన్ని అమలుచేయాలని చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 25 నుండి 28 వరకు సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో నిర్వహించ నున్నట్లు వారు తెలిపారు. ఈ మహాసభల్లో పేదలు, రైతులు, కూలీలు, అసంఘటిత కార్మికులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలు, మహిళలు, యువజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మహాసభను మేధావులు, అన్ని వర్గాల ప్రజలు సహకరించి పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభలకు అఖిలభారత కోఆర్డినేటర్ ప్రకాష్ కారత్, పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు,బృందాకరత్, విజయ రాఘవన్ హాజరవుతున్నారన్నారు. ఈ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఎండి యకూబ్, బాలోజు రమేష్, ఎండి అంకుపావలి, వసంత నాగయ్య, నాయిని కృష్ణ, అంతటి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం సిఐ బండారి కుమార్ చేతుల మీదుగా వీల్ చైర్ పంపిణీ

వెంకటాపురం అర్బన్: ప్రభాతవార్త:



ములుగు జిల్లా వాజేడు మండలంలోని బొల్లారం గ్రామానికి చెందిన శ్యామల శ్రీకాంత్ కొన్ని సంవత్సరాల క్రితం ప్రమాదంలో వెన్నుపూస విరిగిపోయి రెండు కాళ్లు చచ్చు పడిపోవడం జరిగింది. తనకున్న వీల్ చైర్ కరాబవ్వడంతో సిఐ గారి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి బచ్చు రవిచంద్రను సంప్రదించగా వెంటనే శ్యామల శ్రీకాంత్ కొరకు వీల్ చైర్ తప్పించి వెంకటాపురం మండల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్ చేతుల మీదుగా శ్యామల శ్రీకాంత్ కు వీల్ చైర్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బచ్చు రవిచందర్ (వార్త రిపోర్టర్) చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ వనపర్తి రవీందర్ ఏఎస్ఐ రామచంద్రు కానిస్టేబుల్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాదా సీదాగా సర్వసభ్య సమావేశం



మహబూబాబాద్,జనవరి24,(ప్రభాతవార్త): మహబూబాబాద్ పట్టణంలో గురువారం మున్సిపల్ సమావేశం మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన సాదా సీదాగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ గతంలో వార్డుకు ఆమోదించిన విధంగా రూ.5లక్షల



చేసిన పనులకు, మున్సిపల్ నిర్వహణ అత్యవసర ఖర్చులకు మున్సిపల్ సాధారణ నిధులు లేనందున సుమారు 3కోట్లతో లోటు బడ్జెట్ ఉన్నందున ప్రతి వార్డుకు రూ.5లక్షల కేటాయించాలని వార్డు కౌన్సిలర్‌లు డిమాండ్ చేయగా లోటు బడ్జెట్ వలన 5లక్షలు కేటాయించలేక పోతున్నానని అనడంతో కౌన్సిలర్‌లు ముక్త కంఠంతో సమావేశాన్ని వాకౌట్ చేశారు.

**-మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్‌కు ముగిసిన పదవి కాలం:**

మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్‌కు వారి పదవి కాలం ఈ నెల 26న ముగుస్తుండడంతో గురువారం స్థానిక పివిఎస్ఆర్ గార్డెన్‌లో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, మాజీ ఎంపి మాలోతు కవితల పాల్గొని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్‌లను శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు మహబూబాబాద్ మున్సిపాలిటి అన్ని విధాలుగా అభివృద్ది చేశామన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ల సహకారంతో నిధులు తీసుకొచ్చి మున్సిపాలిటి రూపురేఖలో మార్చామన్నారు. పాలకమండలి కూడా సహకారం అందించడంతో తాను మరింత ఉత్సాహంగా మున్సిపాలిటి అభివృద్దికి నిరంతరం కృషిచేశానన్నారు. మున్సిపల్ కమిషనర్, డిఈ, మున్సిపాలిటిలో పనిచేసే ప్రతి ఉద్యోగి ఎంతగానో సహకారం అందించడంతో మున్సిపాలిటిని అభివృద్దిలో రాష్ట్రంలోని అగ్రగామిగా నిలిపామన్నారు. గత మున్సిపాలిటి పాలకమండలి కంటే మేము అభివృద్ది చేసి చూపించామన్నారు. ఈ ఐదు సంవత్సరాలు మున్సిపల్ అభివృద్దికి తొడ్పాటు అందించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమ వ్యాఖ్యాతగా బిల్ కలెక్టర్ సింగు రమేష్ వ్యవహరించారు.

## హత్య కేసును ఛేదించి నిందితుణ్ణి అరెస్ట్ చేసినా సుబేదారీ ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డి

ప్రభాతవార్త సుబేదారి: గురువారం రోజున హత్య కేసు నిందితుడి అరెస్ట్ చేశారు.బుధవారం రోజున జరిగినా మర్డర్ కేసు లో నిందితుడు అయినా ఏనుగు వెంకటేశ్వర్లు లేట్ మల్లయ్య, వయస్సు: 47 సంలు, కులం: మాల, : ఆటో డ్రైవర్ ఇంటి నెం 285, అయోధ్యాపురం రోడ్, మడికొండ గ్రామం, ఖాజీపేట్ మండలం, హనుమకొండ అను వ్యక్తి హన్మకొండ బస్టాండ్ లో ఉన్నాడని సమాచారం తో నిందితుణ్ణి సుబేదారీ పోలీస్ లు అదుపులోకి తీసుకొని విచారించగా, హత్య కు గురి అయినా మాచర్ల రాజు కుమార్ మరియు నిందితుడు మడికొండ కు చెందినా ఒక మహిళా తో ఇద్దరు అక్రమ సంబంధం పెట్టుకొని ఇద్దరి మధ్యన ఘర్షణ పడి నిందితుడు రాజుకుమార్ పై కక్షయ పెంచుకొని ఎలాగైనా అతన్ని చంపాలని పథకం వేసుకొని తన ఆటో లో కత్తి పెట్టుకొని రాజుకుమార్ ను ఫాలో అవుతూ తేది 22.01.2025 రోజున ఉదయం 11.40 గంటలకు సదరు రాజుకుమార్ తన ఆటో లో హన్మకొండ నుండి మడికొండ కు వెళ్తుతుండగా, అదాలత్ లోని దీమార్ట్ ఎదురుగానిందితుడు రాజుకుమార్ అడ్డగించి గొడవ పడి కత్తితో కడుపు, ఛాతీలో పొడిచి చంపి ఆటో వేసు కొని పారిపోయాడు. అని తెలిపి హత్య కు ఉపయోగించినా ఆటో, కత్తి మరియు సెల్ ఫోన్ చూపించగా పోలీస్ లు స్వాధీన పర్చుకున్నారు.



## పర్యావరణ పరిరక్షణపై చెట్ల పెంపకం, అవశ్యకతపై కార్యక్రమాలు విరివికా చేయండి!

### జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ వై. గణేష్

ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం జనవరి 23:



నేడు హనుమకొండ జిల్లా, న్యూశ్యాంపేట్, హంటర్ రోడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో యునైటెడ్ ఫోరం ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ (పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక: గేనినిశ) అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ వై. గణేష్ హాజరై, పర్యావరణ సంరక్షణ యొక్క అవసరాన్ని వివరించారు. ఆయన మాట్లాడుతూ, "మన సమాజంలో పర్యావరణ పరిరక్షణ అత్యంత అవసరం. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు మొక్కలను సంరక్షించడంలో ముందుండాలి. వారి నివాస ప్రాంతాల్లోనూ చెట్లను సంరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని పేర్కొన్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఉప్పలయ్య చేపట్టిన కంపోస్టు గుంత,కిచెన్ గార్డెన్,మినీ ఉద్యాన వనం పనులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిఎఫ్ఓ శ్రీ పురుషోత్తం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. ఉప్పలయ్య , విద్యా వికాస ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీ పెండ్లి ఉపేందర్ రెడ్డి , జాతీయ యువజన పురస్కార గ్రహీత మండల పరశురాములు , మున్సిపల్ హార్టికల్చర్ అధికారి శ్రీ టి.రమేష్, గి.శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

## కేయూ కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఆర్మీకి శిక్షణ

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 23 ప్రభాతవార్త : విశ్వవిద్యాలయ కంప్యూటర్‌సైన్సు విభాగంలో విభాగాదిపతి డాక్టర్ బి.రమ అధ్వర్యంలో నిర్వహిస్తున్న" టు వీక్ ఇన్టెసీవ్ ప్రోగ్రాం ప్రం ఎక్సెల్ టు పవర్ బిఐ ఫర్ ఎన్‌సిసి జవాన్స్" రెండవ రోజున జవాన్‌లు చాలఉత్సాహంగా శిక్షణలో పాల్గొనట్టు, ప్రయోగశాలలో కూడా చాల ఆసక్తి కనపరిచినట్టు డాక్టర్ రమ తెలిపారు. గురువారం శిక్షణలో భాగంగా ఉదయం థియరీ, సాయంత్రం ప్రాక్టికల్ నిర్వహించినట్టు విభాగ ఒప్పంద అధ్యాపకురాలు డాక్టర్ సలోని ఫాతిమా వివిధ అంశాలపై పవర్‌పాయింట్ ద్వార ఎక్సెల్ ఉపయోగించే విధానం, బేసిక్ ఎక్సెల్, వాటి ఫార్ముల గురించి తెలియచేసారు, రోజువారి వ్యవహారాలలో భాగంగా ఏవిధంగా ఉపయోగ పడుతుందో తెలియచేసారు. సందేహాలు నివృత్తి గావించారు.

# లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ

**- అర్హులకు సంక్షేమపథకాలు అందించేందుకు కృషి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు జిల్లా యంత్రాంగం విశేషంగా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని 16వవార్డు సభలో మూడవరోజు కొనసాగుతోన్న ప్రజాపాలన వార్డు సభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26న ప్రతిష్టాత్మకంగా రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, కొత్త ఆహారభద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ల వంటి నాలుగు



సంక్షేమ పథకాలను ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రజాపాలన గ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగిందని, అర్హులకు ఈపథకాల కింద సహాయం అందించాలనేది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌లలో కొత్త దరఖాస్తులు, అలాగే సర్వేలో సేకరించిన వివరాల మేరకు రూపొందించిన జాబితాలో గల అభ్యంతరాల దరఖాస్తులను అందించవచ్చని తెలిపారు.అదేవిధంగా ఎంపిడిఓ కార్యాలయంలోనూ దరఖాస్తులను సమర్పించవచ్చని, ఆయా దరఖాస్తులను పరిశీలించి, అర్హులకు ప్రయోజనం చేకూరుస్తామని భరోసా కల్పించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం అధికప్రాధాన్యతనిస్తూ ఇల్లు నిర్మించుకునేందుకు గాను స్థలంఉన్న వారిది ఒక జాబితాగా, స్థలంలేని వారిది రెండవ జాబితాగా ఈ సభల్లో ప్రదర్శించడం జరిగిందని, ఇందులోని వివరాలను సరిచూసుకోవాల్సిందిగా కోరారు. అలాగే లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, ఇది అర్హుల తుదిజాబితా కాదని, కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని, అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలియజేయగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో గోపీరాం, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ గాదెపాక రామ్‌చందర్, తహసీల్దార్ హుస్సేన్, డీసీఎస్ఓ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ ఆర్టీసీ డిస్పెన్సరీలో గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ప్రోగ్రాం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్టీసీ రీజనల్ మేనేజర్ డి. విజయభాను**

జనవరి 23, ప్రభాతవార్త బాలసముద్రం : ఆర్టీసీ హనుమకొండ డిస్పెన్సరీలో రీజియన్ లోని 9 డిపోల ఆర్టీసీ ఉద్యోగుల స్పౌస్ లకు బుధవారం గ్రాండ్ హెల్త్ చాలెంజ్ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్టీసీ వరంగల్ రీజనల్ మేనేజర్ డి . విజయభాను ముఖ్య అతిథిగా పాల్గొని ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబ సభ్యులతో మాట్లాడి హెల్త్ పరంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్నా హనుమకొండ ఆర్టీసీ డిస్పెన్సరీలో చూపించుకోవాలని, మీరు ఆరోగ్యంగా ఉంటే ఉద్యోగుల ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. ఆర్టీసీకి పరోక్షంగా మీ మద్దతు తెలిపాలని అన్నారు. మెడికల్ గా మీకు



ఎటువంటి ఇబ్బంది ఉన్నా డాక్టర్ గారు సలహా ప్రకారం పెద్ద హాస్పిటలకు రిఫర్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్( ఆపరేషన్స్ ) కేశరాజు భానుకిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) మాధవరావు, పరకాల డిపో మేనేజర్ రవిచంద్ర, ఆర్టీసీ డాక్టర్లు డాక్టర్ కీర్తి, డాక్టర్ మన్మోహన్, డిప్యూటీ ఆర్ ఎం పి ఏ జి వి రావు లతోపాటు తొమ్మిది డిపోలో నుండి వచ్చిన ఉద్యోగులు వారి స్పౌస్ లు పాల్గొన్నారు. అంతేకాక ఈ కార్యక్రమంలో వివిధ డిపోల నుండి వచ్చిన హెల్త్ వాలంటీర్స్ కార్యక్రమంలో పాల్గొని గ్రాండ్ హెల్త్ చాలెంజ్ ప్రోగ్రాం కి తమ పూర్తి సహాయ సహకారాలు అందించారు. వారికి ఆర్టీసీ డాక్టర్లు కీర్తి మన్మోహన్లు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం రేపు, ఎల్లుండి అనగా జనవరి 24 25 తేదీలలో కూడా ఈ గ్రాండ్ హెల్త్ చెకప్ ప్రోగ్రాం ఉంటుందని మిగిలిన ఉద్యోగుల స్పౌస్ లు కూడా ఈ గ్రాండ్ హెల్త్ చాలెంజ్ ప్రోగ్రాంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవలసిందిగా డిస్పెన్సరీ డాక్టర్లు కీర్తి, మన్మోహన్లు తెలిపారు.

# వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

**వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**

**ఇంజనీరింగ్ అధికారులతో వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*



నగర వ్యాప్తంగా 66 డివిజన్ లలోని ఆయా ప్రాంతాల్లో చేపట్టబడి కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మేయర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ పథకాల కింద నగరం లో చేపట్టబడి కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయడానికి ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తూ పూర్తి చేయాలని అన్నారు. అభివృద్ధి పనుల నిర్వహణ లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఇందుకోసం ఇంజనీరింగ్ అధికారులు క్షేత్ర స్థాయి లో పర్యటించి పనుల నిర్వహణ తీరును పరిశీలించాలని, పటిష్ఠంగా నీటి సరఫరా జరగడానికి ఎప్పటికపుడు లీకేజీలను గుర్తించి వెంటనే అరికట్టాలని, వాహనాల మరమత్తు లో జాప్యాన్ని నివారించి చెత్త తరలింపులో ఆటంకాలు లేకుండా చూడాలని, వీధి దీపాలకు ఎప్పటికపుడు మరమత్తులు చేపట్టాలని ఈ సందర్భం గా మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ఈ ఈ లు శ్రీనివాస్ సంతోష్ బాబు ఏ ఈ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.




# భూ యజమానుల అనుమతి లేకుండా ఎవరూ సర్వే చేయకూడదు

**వార్త కథనంపై జి డబ్ల్యూ ఎం సి డిప్యూటీ కమిషనర్ రవీందర్**

*వరంగల్ ప్రతినిధి , ప్రభాత వార్త*



వార్త దినపత్రికలో గురువారం ప్రచురితమైన వరంగల్ నగరంలో భూ కబ్జాల గ్యాంగ్ పై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ (కాజీపేట సర్కిల్) జి రవీందర్ స్పందించారు. నగరంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలో భూ యజమానుల లేదా ప్లాటు యజమానుల అనుమతి లేకుండా ఎవరైనా సర్వే చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రేటర్ మున్సిపల్ అధికారులు గానీ కూడా అధికారులు కానీ భూ యజమానుల అనుమతి లేకుండా అధికారికంగా సర్వే చేయరని ఎవరైనా మున్సిపల్ అధికారులమని లేదా కూడా అధికారులమని అనధికారికంగా సర్వే చేస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు...

# వివో ఏలు పనితీరును మెరుగుపరచుకోవాలి

**నిర్దేశిత లక్ష్యాలను గడువులో పూర్తి చేయాలి**

**అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు**

**డిఆర్డిఓ కౌసల్యాదేవి**

*వర్ధన్నపేట,ప్రభాతవార్త*



మహిళా ఆర్థిక సామాజిక అభి వృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న లక్ష్యాలను నిర్దే శించిన గడువులోగా పూర్తిచేయాలని, వివో ఏలు విధుల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని డిఆర్డిఏ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్య దేవి అన్నారు. గురువారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని సెర్ప్ కార్యా లయంలో వర్ధన్నపేట బ్లాక్ పరిధి లోని పార్వతగిరి రాయపర్తి వర్ధ న్నపేట మండలాల వివోఏలకు మహిళా శక్తి, సెర్ప్ కార్యక్రమాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి డిఆర్డిఓ కౌసల్యాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ ఐక్య సంఘాలు అందించే సేవల ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించారని, అంతేకాకుండా సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములుగా చేయుటకు వివోఏలు కృషి చేయాలని సూచించారు. మహిళా ఆర్థిక సామాజిక అభివృద్ధికి గ్రామ ఐక్య సంఘాల సహాయకులే పునాది అని ఉపదేశించారు. క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని అప్పుడే వ్యవస్థలోని సంస్థలు బల్లవుపేతమవుతాయని తెలిపారు. ఈనెల 25న జిల్లాలోని అన్ని గ్రామాల్లో జరిగే జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వి జ య ం వ ం త ం చేయుటకు వివోఏలు కృషి చేయాలని డిఆర్డిఓ కంసల్యదేవి వివో ఏలను సెర్ప్ సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఠిడీతి జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు మునిగాల దయాకర్ అనిత సరిత స్త్రీ నిధి ఆర్ఎం సైదిరెడ్డి పర్వతగిరి వర్ధన్నపేట రాయపర్తి మండలాల ఏపీఎంలు వేణు సుధాకర్ కృష్ణమూర్తి కిరణ్ అశోక్ గీత సీసీలు గోలి కొమురయ్య రమేష్ యాదగిరి పావని రమ రవీందర్ స్వామి అనిల్ శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్లు, వివో ఏలు ఎస్విఈపి సిఆర్పీలు మండల సమైక్య అకౌంటెంట్ రేవతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై ని కలిసిన తాజా మాజీ సర్పంచులు

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో స్థానిక ఎస్సై నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సై ప్రవీణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తాజా మాజీ సర్పంచులు వారిలో మాజీ సర్పంచుల పోరం అధ్యక్షులు బూర్గుల రామారావు స్థానిక సర్పంచ్ నిరంజన్ రెడ్డి కేశపూర్ సర్పంచ్ ఈర కృష్ణవేణి మహేందర్ సూరారం సర్పంచ్ సాంబమూర్తి గౌడ్ చింతలపల్లి సర్పంచ్ కుడితాడి అనిత రాజు కోతుల నడుమ సర్పంచ్ బోయిన్పల్లి రజిత దేవేందర్ రావు ఇందిర నగర్ సర్పంచ్ ప్రసాద్ వల్భపూర్ సర్పంచ్ మమత ప్రతాప్ వీర నారాయణపూర్ సర్పంచ్ మమత నాగేశ్వర్ పెంచికల్పేట్ సర్పంచ్ శ్యామల సురేష్ రెడ్డి వారిలో ఉన్నారు.



# మురుగునీటి మధ్య తెలంగాణ కాలనీ

**దోమలు దుర్వాసనతో గృహవాసులు రోగాల పాలు**

**డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలంటూ కాలనీవాసుల డిమాండ్**

**మంత్రి ఆదేశాలను బేఖాతర్ చేస్తున్న అధికారులు**

**దిక్కుతోచని స్థితిలో కాలనీవాసులు**

**మురుగునీటి మధ్య తెలంగాణ కాలనీ**

**దోమలు దుర్వాసనతో గృహవాసులు రోగాల పాలు**

**డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలంటూ కాలనీవాసుల డిమాండ్**

**మంత్రి ఆదేశాలను బేఖాతర్ చేస్తున్న అధికారులు**

**దిక్కుతోచని స్థితిలో కాలనీవాసులు**

*జనవరి 23, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*



వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగసాయిపేట తెలంగాణ కాలనీవాసులు మురుగునీటి మధ్య అష్ట కష్టాలు పడుతున్నారు.కాలనీ ఏర్పడి ఏళ్ల తరబడి జరిగిన ఇక్కడ సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇండ్ల మధ్యనే నీరు చేరి దుర్వాసన దోమలతో గృహవాసులు రోగాల పాలవుతున్నారు.తమ సమస్య పరిష్కరించాలని నగర మేయర్ కమిషనర్ కలెక్టర్ తో పాటు సంబంధిత అధికారులు అందరికీ వందలసార్లు మొరపెట్టుకున్న ఫలితం శూన్యం.అంతేకాకుండా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రమాణ స్వీకారం చేసి వరంగల్ కు వచ్చిన మొదటిసారి తెలంగాణ కాలనీ సందర్శించారు.అక్కడ ఉన్న పరిస్థితిని క్షుణ్ణంగా గమనించి కాలనీలో మురుగునీరు నిల్వకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.అయినా కూడా నేటి వరకు పరిస్థితి అదే పద్ధతిలో ఉంది.అసలు కాలనీలో వాడే నీరు బయటికి వెళ్లలేని పరిస్థితి ఉండడంతో వర్షాకాలమే కాదు ఎండాకాలం చలికాలం కూడా ఇండ్ల మధ్య నీరు ఉండడం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది.కొందరి ఇండ్లు అమ్మకానికి పెట్టి ఆ ఇండ్లు ఖాళీ చేసి వెళ్లిన దుస్థితి ఏర్పడింది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తమ సమస్యను పరిష్కరించి తాము కాలనీలో సుఖంగా సంతోషంగా ఉండేలా చూడాలని కాలనీ ప్రెసిడెంట్ పెద్ది ఎల్లయ్య ,ఏడు దొడ్ల నరేందర్ రెడ్డి, సుంకరి రఘునందన్, గంగిశెట్టి శ్రీనాథ్, పిల్ల రవి ప్రసాద్, పెద్ది సాంబయ్య, ఎన్నుబోతుల రవీందర్, మాడిపేద్ది సుధాకర్, బూరుగుపల్లి వేణు, పాషా, సంపత్, నరసయ్య, యుగేందర్, కిరణ్, కాలనీవాసులు వేడుకుంటున్నారు.

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగసాయిపేట తెలంగాణ కాలనీవాసులు మురుగునీటి మధ్య అష్ట కష్టాలు పడుతున్నారు.కాలనీ ఏర్పడి ఏళ్ల తరబడి జరిగిన ఇక్కడ సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇండ్ల మధ్యనే నీరు చేరి దుర్వాసన దోమలతో గృహవాసులు రోగాల పాలవుతున్నారు.తమ సమస్య పరిష్కరించాలని నగర మేయర్ కమిషనర్ కలెక్టర్ తో పాటు సంబంధిత అధికారులు అందరికీ వందలసార్లు మొరపెట్టుకున్న ఫలితం శూన్యం.అంతేకాకుండా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రమాణ స్వీకారం చేసి వరంగల్ కు వచ్చిన మొదటిసారి తెలంగాణ కాలనీ సందర్శించారు.అక్కడ ఉన్న పరిస్థితిని క్షుణ్ణంగా గమనించి కాలనీలో మురుగునీరు నిల్వకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.అయినా కూడా నేటి వరకు పరిస్థితి అదే పద్ధతిలో ఉంది.అసలు కాలనీలో వాడే నీరు బయటికి వెళ్లలేని పరిస్థితి ఉండడంతో వర్షాకాలమే కాదు ఎండాకాలం చలికాలం కూడా ఇండ్ల మధ్య నీరు ఉండడం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది.కొందరి ఇండ్లు అమ్మకానికి పెట్టి ఆ ఇండ్లు ఖాళీ చేసి వెళ్లిన దుస్థితి ఏర్పడింది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తమ సమస్యను పరిష్కరించి తాము కాలనీలో సుఖంగా సంతోషంగా ఉండేలా చూడాలని కాలనీ ప్రెసిడెంట్ పెద్ది ఎల్లయ్య ,ఏడు దొడ్ల నరేందర్ రెడ్డి, సుంకరి రఘునందన్, గంగిశెట్టి శ్రీనాథ్, పిల్ల రవి ప్రసాద్, పెద్ది సాంబయ్య, ఎన్నుబోతుల రవీందర్, మాడిపేద్ది సుధాకర్, బూరుగుపల్లి వేణు, పాషా, సంపత్, నరసయ్య, యుగేందర్, కిరణ్, కాలనీవాసులు వేడుకుంటున్నారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకలు పక్కాగా చేపట్టాలి

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



**జనగామ టౌన్, జనవరి 23 ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. గురువారం ఈనెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా ధర్మకంచలోగల మినీస్టేడియాన్ని డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సందర్శించి, గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల గురించి పరిశీలించి, పోలీస్, రెవెన్యూ, వివిధ శాఖల సంబంధిత అధికారులకు పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టేజ్ నిర్వహణ, ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని ఆర్డీవోకు ఆదేశించారు. స్టేడియం చదును, పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్‌కు సూచించారు. డీడబ్ల్యూఓ, వ్యవసాయశాఖ, ఫిషరీస్, టూరిజం, మెప్మా, విజయడెయిరీ, తదితర శాఖలకు చెందిన స్టాల్స్‌లను ఏర్పాటు చేయాలని డీఆర్డీఓను ఆదేశించారు. అగ్నిమాపకయంత్రం, అంబులెన్స్, ఆరోగ్యశాఖ సిబ్బంది, కిట్లను అందుబాటులో ఉంచాలని, నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని, రాకపోకలకు ఆటంకం కలగకుండా పార్కింగ్ స్థలాన్ని కేటాయించి, వచ్చేదారి, వెళ్ళేదారులను వేర్వేరుగా ఏర్పాటు చేయాలని, పటిష్ట పోలీసు భద్రత ఉండేలా చూసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. ఎవరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సరైన జాగ్రత్తలను పాటించాలని, అన్నిశాఖల అధికారులు సంయుక్తంగా సమన్వయంతో పనిచేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. అన్నిశాఖల అధికారులు, ప్రజలు, విద్యార్థులు ఈనెల 26వ తేదీన ఉదయం 8.30గంటల వరకు స్టేడియంకి చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో ఏఎస్పీ పండారి చేతన్ నితిన్, ఆర్డీవో గోపీరాం, డీపీఓ రామారావునాయక్, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, డీఎంసీఎస్ సరస్వతి, డీఆర్డీపీ వసంత, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి, ఇతర వివిధ శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన.. గ్రామసభల పేరుతో కాంగ్రెస్ మోసం

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య




**రఘునాథపల్లి, జనవరి 23 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో నాలుగు పథకాలు అమలు చేసేందుకు గ్రామసభల పేరుతో పోలీసులను వెంటబెట్టుకొని గ్రామ సభలు నిర్వహిస్తూ ప్రజల్ని మభ్యపెడుతూ మోసం చేస్తుందని స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. గురువారం మండలంకేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతు దీక్ష పేరుతో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్ అధ్యక్షతన వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య విచ్చేసి దీక్షలోపాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 15 వేల రూపాయలు రైతు భరోసా ఇవ్వాలని అయన డిమాండ్ చేసారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో గ్రామ సభలు నిర్వహిస్తుడంగా అధికారులను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తూ ఉండడంతో పోలీసులతో ప్రశ్నించే ప్రజల గొంతులను నొక్కే ప్రయత్నం చేయడం సరైన విధానం కాదన్నారు. కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు పోలీసుల సహకారం ఎందుకని అయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజలవద్దకు వచ్చేందుకు మొఖంలేక అధికార పార్టీ ఎమ్మెల్యేలు పోలీసు పహార నడుమ గ్రామసభలకు వస్తున్నారని అయన ఏద్దేవా చేశారు. అయినా కూడా గ్రామసభల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటూ ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ నిలదీస్తుండడంతో ఎమ్మెల్యేలంతా పరుగులు పెడుతున్నారని అయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ పదేళ్ల పాలనలో రైతులకు ఉచిత విద్యుత్తు, రైతుబంధు, రైతుబీమా, రైతురుణమాఫీ అదేవిదంగా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటివరకు ఏ ఒక్కటి కూడా పూర్తిగా అమలుకు నోచుకోలేదని అయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరికి స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలోని ప్రజలను ఓటు అడిగే హక్కు లేదన్న విషయాన్నీ ప్రజలు నీలధీయాలని అన్నారు. ప్రజలను ఓటు అడిగే హక్కు ఒక్క బిఆర్ఎస్ పార్టీకే ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇప్పటి నుండే సమయాత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్, మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ చేబెల్లి సంపత్, టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, కొర్ర రాజేందర్ నాయక్, గూడ కిరణ్, దుబ్బాక హరీష్, మండల మహిళ నాయకురాలు తిప్పారపు రమ్య, తిప్పారపు మమత, బొంగు అయిలయ్య, మాజీ సర్పంచ్ గవ్వాని నాగేశ్వరరావు, గుండె జోసఫ్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లోని సీట్లకు ఉమ్మడి ప్రవేశపరీక్ష

- కలెక్టరేట్‌లో సహాయకేంద్రం ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



**జనగామ టౌన్, జనవరి 23 ప్రభాతవార్త :** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో గురుకులాల్లోని సీట్ల ప్రవేశానికి విద్యార్థుల సహాయార్థం ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ గురుకులాల్లో చదివే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ఇక్కడ విద్యను పొందితే ఉన్నతంగా రాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. ధ్రువపత్రాలను సత్వరం జారీ చేసేందుకుగాను ఈ సహాయకేంద్రం ప్రతీరోజూ ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటుందని, 9052308621 నంబర్ లో సంప్రదించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. 2025-26 విద్యాసంవత్సరానికి గాను వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాలకోసం ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేయగా, అర్హత, ఆసక్తి గల విద్యార్థినీ విద్యార్థులు ప్రకటించిన విధంగా, ఉన్న గడువులోగా దరఖాస్తులను పూర్తిచేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మేరకు దరఖాస్తుల వివరాలను వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశపరీక్షకు దరఖాస్తులను ఆయా గురుకులాలు స్వీకరిస్తున్నాయి. అలాగే ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీల భర్తీకి, టీజీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ గౌలిదొడ్డి, అలుగునూర్ సీఓఈలలో 9వ తరగతిలో ప్రవేశాలు, టీజీఎస్డబ్ల్యూ ఆర్ఈఐఎస్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈలలో 8వ తరగతిలో ప్రవేశాలు, టీజీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ రుక్మాపూర్ సైనిక్‌స్కూల్, మల్కాజిగిరి ఫైన్‌ఆర్ట్స్ స్కూల్‌లో 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు ప్రకటన జారీ చేశారు. దరఖాస్తులను వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో మాత్రమే సమర్పించాలని స్పష్టం చేశారు. దరఖాస్తు చేసుకునేందుకు గాను కులం, ఆదాయం, ఆధార్‌కార్డు, జనన ధ్రువీకరణ పత్రాలతోపాటు ఫోటోలు అందించాలన్నారు. ఆయా ఖాళీల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు వచ్చేనెల 1న చివరి తేదీ అని, పరీక్షను ఫిబ్రవరి 23వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు.



జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పల, తరిగొప్పుల, లింగాలఘణపురం

# సంక్షేమ పథకాల ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్



**జనగామ టౌన్, జనవరి 23 ప్రభాతవార్త :** సంక్షేమ పథకాల ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతంగా చేయాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం జనగామ మండల ఎంపీడీవో కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సందర్శించి సంక్షేమ పథకాల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా చేపడుతున్న ఆత్మీయభరోసా డాటా ఎంట్రీ ప్రక్రియను అదనపు కలెక్టర్ పరిశీలించారు. తప్పులు లేకుండా జాగ్రత్తగా సేకరించిన నివేదికలోని అన్నిపేర్లను ఆన్లైన్ చేయాలన్నారు. అదనపు కలెక్టరు వెంట ఎంపీడీవో సంపత్ కుమార్ ఏపీఓ డాటాఎంట్రీ ఈజీఎస్ ఆపరేటర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభల్లో గందరగోళం.. వాగ్వాదం

**పాలకుర్తి, జనవరి 23 ప్రభాతవార్త :**



పాలకుర్తి మండలంలో జరుగుతున్న గ్రామసభలు రసాభాసాగా మారాయి. పలుచోట్ల గందరగోళంకు దారితీస్తున్నాయి. పాలకుర్తి, ముత్తారంలో జాబితాలో తమపేర్లు లేవని ప్రజలు అధికారులను నిలదీశారు. బారాస, భాజపాకు చెందిన నేతలు అనర్హులను ఎంపికచేసి, జాబితాలో చేర్చారని నినాదాలు చేశారు. కాంగ్రెస్ నాయకులు చూసుకోవడంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. పాలకుర్తిలో కాసేపు గందరగోళం నెలకొనగా పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితి చక్కదిద్దారు. తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు మాట్లాడారు. దరఖాస్తుల ప్రక్రియ నిరంతరంగా ఉంటుందని, ప్రజలు ఎప్పుడైనా దరఖాస్తులను సమర్పించవచ్చని వారు తెలిపారు.

# రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా సిద్ధూ లెవన్‌టీం

**జనగామ కల్చరల్, జనవరి 23 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో సిద్ధూ లెవన్ టీం విజేతగా నిలిచింది. జనగామ జిల్లాకేంద్రంలోని ప్రెస్టన్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్-5లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ రంగు శ్రీధర్ ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీన నిర్వహించగా టోర్నమెంట్‌లో 44టీంలు పాల్గొన్నాయి. కాగా, చివరి రోజైన ఫైనల్ మ్యాచ్‌లో ప్రెస్టిన్ సిద్ధూ లెవన్‌టీం వర్సెస్ చంటి హైదరాబాద్‌టీం పోటీపడగా సిద్ధూ లెవన్‌టీం ఫైనల్ విజేతగా నిలిచింది. మ్యాన్ ఆఫ్ ది సీరిస్‌గా డి.వంశీ, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా సిహెచ్.రాజేశ్, బెస్ట్ బాట్స్‌మెన్ ఆఫ్ ద టోర్నమెంట్‌గా సిహెచ్.రాజేష్, బెస్ట్ బౌలర్ ఆఫ్ ద టోర్నమెంట్‌గా కనకరాజు నిలిచారు. ఈసందర్భంగా విజేతలైన సిద్ధూ లెవన్‌టీమ్ టోర్నమెంట్ కప్‌తోపాటు రూ.50వేల నగదుపారితోషికాన్ని పొందారు. ఈసందర్భంగా పలువురు వారిని అభినందించారు.



# ఆందోళన చెందకూడదు...అర్హులందరికి న్యాయం చేస్తాం

–జల్లి గ్రామ సభలో ఎమ్మెల్యే దొంతి

**చెన్నారావుపేట, జనవరి 23, ప్రభాతవార్త**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎక్కడ తమకు ఎక్కడ రావేమో అని ప్రజలు భయాందోళన చెందకూడదని అర్హులైన వారందరికి న్యాయం జరిగేలా చూస్తామని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన లబ్ధిదారుల ఎంపిక కోసం చేపట్టిన గ్రామ సభలు గురువారం మండలంలోని జల్లి, ఖాదర్‌పేట, లింగాపురం, పత్తినాయక్‌తండా, తోపనగడ్డతండా, పుల్లయ్య బోడుతండా, బోడమాణిక్యతండా గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేశారు. జల్లి గ్రామ సభలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం దశల వారిగా అమలు చేస్తుందన్నారు. ప్రతి పేదవాడికి పథకాలు అందించడమే లక్ష్యమన్నారు. జాబితాలో పేర్లు రాని వారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు త్వరలోనే అమలు అవుతాయన్నారు. గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 26న పథకాలు అమలు అవుతాయన్నారు. అంతేకాకుండా ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పంట రుణమాఫి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడిపై గ్యాస్ సిలెండర్ అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. రానున్న రోజుల్లో మరిన్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, తహసీల్దార్ ఫణికుమార్,




ఎంపిడివో శ్రీవాణితో పాటు ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో...**మండలంలోని మూడవ రోజు గ్రామ సభలు గోవిందాపూర్, రాంపూర్, శనిగరం, ముచ్చింపుల, కొండాయిల్‌పల్లి, మేడపల్లి గ్రామాలలో తహసీల్దార్ ముప్పు కృష్ణ ఎంపిడివో నర్సింహమూర్తి, ఎంపివో రవి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు గ్రామ సభలు నిర్వహించగా ఈ గ్రామ సభల్లో ఓ పక్క తమ తమ పేర్లు ఎంపిక కాలేదని నిరసనలు వెల్లువెత్తగా మరో పక్క ఎంపికైన లబ్ధిదారుల పేర్లను అధికారులు చదివి వినిపించారు. ఆయా సమస్యలపై పార్టీలకతీతంగా గ్రామస్తులు గ్రామ సభకు వచ్చిన అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఏదేమైనప్పటికి రసాబాసా నిరసనల మధ్య మూడో రోజు గ్రామ సభ కొనసాగింది.

**దుగ్గొండిలో....** అర్హులైన నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రేషన్ కార్డులు ఇందిరమ్మ గృహాలకు అర్హులను ఎంపిక చేయడానికి నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని ఎంపిడివో డా. లెక్కల అరుందతి అన్నారు. మండలంలోని నారాయణతండా గ్రామంలో గురువారం ప్రజాపాలన గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వలసలు నివారించడానికి వ్యవసాయ కూలీల కుటుంబాలకు అండగా ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నిరుపేదలైన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. జాబితాలో పేర్లు లేని వారు ఎవరు అధైర్యపడవద్దన్నారు. పథకాలు రాని వారు కలత చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏపీవో శ్రీనివాస్, రాజేందర్, పంచాయతీ కార్యదర్శులు సతీష్‌కుమార్, పులి రఘుపతి, తదితరులు పాల్గొన్నారు. మండలం లోని బొబ్బిరోనిపల్లి గ్రామంలో ప్రజాపాలన గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా బొబ్బిరోని పల్లి గ్రామ రైతులు శంకేషి కమలాకర్ మాట్లాడుతూ రైతులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం అయ్యారన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫి చేస్తామని ఒక్కటి కూడా చేయలేదన్నారు. ఒక్క రైతు ఖాతాలో డబ్బులు పడలేదన్నారు. రైతు భరోసా రెండు పంటలకు వెస్తామని చెప్పి ఇంత వరకు రైతుల ఖాతాలో వేయలేదన్నారు. గ్యాస్ డబ్బులు అకౌంట్‌లో పడుతాయని చెప్పిన పాలకులు ఒక్కరికి కూడా పడలేదన్నారు. దసరా మహిళలకు చీరెలు ఇస్తామని చెప్పి ఒకటి కూడా ఇవ్వలేదన్నారు. వికలాంగులకు వృద్దులకు పెన్షన్లు పెంచుతామని చెప్పి ఇంతవరకు కూడా ఇవ్వలేదన్నారు. అనంతరం డిప్యూటి తహసీల్దార్ ఉమారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ వినతిపత్రంలో దానం వెంకటయ్య, కొలిపాక చంద్రమౌళి, కొనకటి స్వామిలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శశిధర్, టిఎ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు

నర్సంపేట, జనవరి 23, ప్రభాతవార్త

పట్టణంలో 21వ డివిజన్‌లో సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వేచ్ఛ స్వాతంత్ర్య పోరాటయోధుడు సుభాష్‌చంద్రబోస్ అని భారత స్వాతంత్ర్యం కోసం నేతాజి చేసిన పోరాటం త్యాగం అసమానన్నారు. అజాద్‌హింద్ ఫౌజ్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజి సుభాష్ చంద్రబోస్ అని నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటి చైర్మన్ గుజ్జుల మాధవరెడ్డి, మాజీ సొసైటి వైస్ చైర్మన్ పాలాయి రవి, 21వ డివిజన్ కౌన్సిలర్ ములకల వినోద సాంబయ్య, మాజీ సర్పంచ్ నల్లా మనోహర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి అజ్మీర శంకర్‌నాయక్, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మసూద్‌పాషా, ఆడెపు రమాదేవి, తక్కళ్లపల్లి రమాదేవి, గద్ద జ్యోతి, వేల్పుల దేశిలక్ష్మి, వజినపల్లి శారదా, వెంకటేశ్వర్లు, 21వ డివిజన్ అధ్యక్షుడు రామగోని శ్రీనివాస్, రామగోని సుధాకర్, ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, మాధవరెడ్డి, పట్టణ యూత్ కార్యదర్శి దేశి సాయికిరణ్, పటేల్ పాలాయి అభినవ్‌పటేల్, పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో...**అజాద్ హిందు ఫౌజ్ నిర్మాణ కర్త



భారత స్వాతంత్ర్య యుద్ధ నౌక నేతాజి సుభాష్‌చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు నల్లబెల్లి మండల కేంద్రంలోని దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణంలో ఘనంగా జరిగాయి. ముందుగా ఆ మహానుభావుడి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల సాంబరావు దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో స్వాతంత్ర్య సమర ఉద్యమంలో ముందుండి పోరాటాలు నిర్వహించిన ఉద్యమనేత నేతాజి సుభాష్‌చంద్రబోస్ అని వారు గుర్తు చేశారు. ఆంగ్లేయుల అరాచకాలను నిర్మూ ళించేందుకు ఆజాద్‌హిందుపౌజ్ దళాన్ని ఏర్పాటు చేసి దళిపతిగా వ్యవహరించాడన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిర్విరామ పోరాటం చేసిన యోదుడు సుభాష్ చంద్రబోస్ అన్నారు. నేటి యువత ఆ మహనీయుడిని స్మరించుకోవడం బాధ్యతని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు పులి రమేష్‌గౌడ్, స్థానిక పంచాయతీ కార్యదర్శి సాదనపల్లి ధర్మేందర్, ఎండి. శబ్బీర్, పెరుమాండ్ల విష్ణు, పంచాయతీ సిబ్బంది, పులి చక్రపాణి, లింగయ్య, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో....**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేతాజి సుభాస్ చంద్రబోస్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆ మహానుబావుడి చరిత్రను గుర్తు చేశాడు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, పార్టీ మండల కార్యదర్శి జట్టి రాంమూర్తి, మామిండ్ల కుమారస్వామి, బొట్ల మొగిళి, పూల్‌సింగ్, ఇంద్రసేనా, మల్లయ్య, రఘు, వీరన్న, సారయ్య, ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్‌చంద్రబోస్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

**చెన్నారావుపేట, జనవరి 23, ప్రభాతవార్త** దేశ స్వాతంత్ర్యం కోసం శ్రమించి ప్రజల్లో దేశభక్తి ఐక్యతను చాటిన సుభాష్‌చంద్రబోస్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని జయముఖి కళాశాల ఓఎస్‌డి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సుభాష్‌చంద్రబోస్ జయంతి పరాక్రమ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో గురువారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబోస్ విద్యార్థి దశ నుండే దేశభక్తిని పెంపొందించుకున్నాడన్నారు. నిస్వార్థ్య సేవ అంఖిటిత దీక్షతో అనాధి కాలంలోనే వెలుగొందాడన్నారు. అలాంటి మహోన్నతుడి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జానకి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావుతో పాటు వివిధ విభాగల అధిపతులు, ప్రొఫేసర్లు విద్యార్థులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

## దేవాదుల పైప్‌లైన్ పనులు ప్రారంభం

నల్లబెల్లి, జనవరి 23, ప్రభాతవార్త



మండలంలోని రంగాయచెరువకు గొలుసుకట్టు చెరువులైన మేడపల్లి చెరువుతో పాటు మామిండ్ల చెరువుకు సంబంధించిన గోదావరి జలాలకు పైప్‌లైన్ పనులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో గురువారం పనులను ప్రారంభించారు. యాసంగి పంటకు సుమారు వెయ్యి ఎకరాలకు సాగు నీరు అందించాలని అన్నదాతలు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకురావడంతో సంబంధిత అధికారులతో మాట్లాడిన దొంతి పనులకు శ్రీకారం చుట్టారు. దీంతో సంబంధిత ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెగా కంపెని ఇంజనీర్లు ఆదినారాయణ, అనిల్, శివకుమార్, ఎఇలు, డీఈలు, గోవిందాపూర్ మాజీ ఎంపిటిసి జిల్లా మునేందర్, మేడపల్లి మాజీ ఎంపిటిసి అంజలి మోహన్, ఆయకట్టు రైతులు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గృహ హింస చట్టాలపై అవగాహన సదస్సు

చెన్నారావుపేట, జనవరి 23, ప్రభాతవార్త




మండలంలోని కోనాపురం అక్కల్‌చెడ గ్రామాల్లో గృహహింస వరకట్న వేదింపుల చట్టాలపై గురువారం అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. శిశు దివ్యాంగుల వయోవృద్దుల శాఖ వరంగల్ సఖి సెంటర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు మహిళలు, తరలి వచ్చారు. ఈ సందర్భంగా సఖి కేంద్రం వర్కర్లు తిరుమల, స్వప్నలు మాట్లాడుతూ సఖి కేంద్రం ద్వారా అందించే సేవలను వారికి వివరించారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిన నేటి రోజుల్లో గృహహింస వరకట్న వేదింపులు ఉండటం దురదృష్టకరమన్నారు. సమస్యను ప్రాథమిక దశలోనే అంతమొందించాలన్నారు. దీనిపై మహిళలు, యువతులు, మరింత చైతన్యవంతం కావాలన్నారు. ఇవే కాకుండా ఎలాంటి అత్యవసర సమస్యలు వచ్చినప్పుడు 100, 181, 1098, 14567 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివోఏలు రమేష్, మహేందర్, అంగన్వాడీ టీచర్లు, కవిత, పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



**దుగ్గొండి, జనవరి 23, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి కోసం కృషి చేయడానికి సోలర్ పవర్ ప్లాంట్ ఉత్పత్తి ద్వారా పరిపృష్టి సాధించడానికి కృషి చేస్తుందని తెలంగాణ ఇందన వనరుల అభివృద్ధి సంస్థ రెడ్‌కో మేనేజర్ మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో గురువారం వ్యవసాయ భూమిని అధికారులు పరిశీలించారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసి మహిళలను విద్యుత్ ఉత్పాదకత వైపు అవగాహన కల్పించి చిన్నతరహా పరిశ్రమతో ఆర్థికంగా అభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏడీ లక్ష్మణ్, ఏపీడీ రేణుక దేవి, ఏఈ ప్రత్యుశ, డీపిఎం భవాణి, ఏపిఎం రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ అక్కపెల్లి సుధాకర్, మాజీ ఎంపిటిసి మోడెం మల్లేషం, సీసీ పద్మ, ఆర్ఐ రాంబాబు, సీఏలు రడం కవిత, సంకటి కవిత, తోటకూరి లావణ్య, కొలువుల రాధిక తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతాయి

**గోపాల్ పూర్**

**గ్రామసభలో ఎమ్మెల్యే గండ్ర**

*చిట్యాల, జనవరి 23, ప్రభాత వార్త:* సంక్షేమ పథకాలను పేదలందరికీ అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు అన్నారు. గురు వారం, మండలం గోపాలపూర్ గ్రామాలల్లో ప్రజాపాలన గ్రామ వార్డు సభకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంత రం ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఎంతో ప్ర తి ష్టాత్మకంగా అమలు చేయను న్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపి ణీకి సంబంధించి గత మూడు రోజులుగా గ్రామ సభలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. లిస్టు



లో పేర్లు లేనివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు..ప్రజాపాలన, కుల గణన సర్వేలో భాగంగా సేక రించిన ఫిర్యాదులతో పాటు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసు కున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. అర్హు లైన వారు ఉండి జాబితాలో పేరు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తు ల ను కూడా పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలులో భాగంగా అర్హులైన వారందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, ఇందిర మ్మ ఇళ్ల మొదటి దశలో సొం త స్థలం ఉన్న వారికి ఇస్తున్న ట్లు తెలిపారు. తరువాతి దశ లో భూమి లేని వారికి ఇస్తా మని తెలిపారు. ఈ సభలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , భూపాలపల్లి ఆర్డీవో రవి, నోడ ల్ అధికారి చిన్నయ్య, మా ర్కె ట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదే వి ,ఎంపీడీవో జయశ్రీ, పిఏసి ఎస్ వైస్ చైర్మన్ ఏరుకొండ గణపతి ,కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షులు గూట్ల తిరు పతి నాయకులు కామిడీ రత్నాకర్ రెడ్డి మూల శంకర్ గౌడ్, దుప్పటి శ్రీనివాస్ సదా నందం ,వివిధ శాఖల అధికా రులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ కాలని రెండవ ఆవిర్భా వేడుకలను జయప్రదం చేయండి

**సోతుకు.ప్రవీణ్ కుమార్**

**సిపిఐ పట్టణ కార్యదర్శి**

*భూపాలపల్లి టౌన్, జనవరి 23, ప్రభాతవార్త* జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సర్వేనెంబర్ 280లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటం నిర్వహించడం జరుగుతుందని సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సోతుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భగత్ సింగ్ కాలనీ రెండో ఆవిర్భావ వేడుకల ను పురస్కరించుకొని ఈ నెల 24వ తేదీన భగత్ సింగ్ కాలనీ లో బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క బహిరంగ




సభకు సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భూపాలపల్లి శాసన సభ్యులు గండ సత్యనారాయణ రావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. ఇండ్లు లేని నిరుపేదలు సుమారు 1500 మంది గుడిసెలు వేసుకొని నివసించడం జరుగుతుందని తెలిపారు. భగత్ సింగ్ కాలనీలో రోడ్లు, సైడ్ డ్రైనేజ్, ఇంటి నెంబర్లను వెంటనే అధికారులు కేటాయించాలని కోరారు. గుడిసె వాసుల మంచి నీళ్ల కోసం సుమారు రెండు లక్షల నిధులతో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బోర్ ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ యొక్క బోర్ ని బహిరంగ సభ రోజున ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. సిపిఐ నాయకులు క్యాతరాజు సతీష్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, తిరుపతి, రవి, సింహాద్రి, రమేష్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# భూమిలేని నిరుపేద కూలీలకు యేట 12 వేలు

**కాంగ్రెస్ ప్రభుత్వం తోనే**

**నిరుపేదలకు మేలు**

**రేషన్ కార్డుల జారి**

**నిరంతర ప్రక్రియ**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర**

**సత్యనారాయణ రావు**

*రేగొండ, జనవరి 23 ప్రభాతవార్త :* భూమిలేని నిరుపేద కూలీలకు ఏటా ..12 వేలు అందిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని కొత్తపల్లి బి, గోరుకొత్తపల్లి మండలంలోని చెన్నాపూర్ గ్రామంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు అధ్యక్షతన ప్రజా పాలన గ్రామసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. అర్హులైన చిట్ట చివరి వ్యక్తుల వరకు సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు అయిన. ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యం ను అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని తెలిపారు. త్వరలోనే సన్నబియ్యం అందిస్తామని అన్నారు. గత పది సంవత్సరాల



నుండి టీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కరికి కూడా రేషన్ కార్డులు అందించలేదని ఆరోపించారు. ఇప్పటినుండి అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు ఇస్తామని తెలిపారు. రేషన్ కార్డును స్మార్ట్ కార్డు రూపంలో ఇస్తున్నామని, అదే కార్డు రేషన్ సరుకుల కోసం, మహిళలకు బస్సు పాస్ కోసం, ఇతర సంక్షేమ పథకాల కోసం ఉపయోగపడుతుందని తెలిపారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఇప్పుడు రేషన్ కార్డు రాణి ప్రజలు ఆందోళన చెందవద్దని దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. గత ప్రభుత్వం రైతుబంధు కింద 5000 అందిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ప్రతి పంటకు ..6 వేలు అందిస్తామని తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరిట రైతులను ఇబ్బందులకు గురిచేసారని ఆరోపించారు. భూమాత పోర్టల్ ఈ యాప్ ను తీసుకువచ్చామని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాసిల్దార్, ఆర్డీఓ లకు పూర్తి బాధ్యత అప్పగించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, తాసిల్దార్ శ్వేతారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, గోరి కొత్తపల్లి తాసిల్దార్ వీరభద్రం, వ్యవసాయ అధికారి వాసుదేవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జంగిటి సుధాకర్, కొడగాని తిరుపతి, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు దోకుల రాజేందర్, భూతం నరసయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్, పున్నం రవి, మైస భిక్షపతి, నాయకులు లింగంపల్లి రామారావు, మెరుగు లింగమూర్తి, అల్లే దేవేందర్, నాగపురి శ్రీధర్, ఏల్పుగొండ రవి, పల్లెబోయిన రాజేందర్, పొనగంటి వీరబ్రహ్మం, కొలెపాక సాంబయ్య, ఏనుగు రవీందర్, యువజన సంఘం నాయకులు కోయిల క్రాంతి, ముదురుకోళ్ల తరుణ్, కొమ్మరాజు భాస్కర్ తది తరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

## మృతుడి కుటుంబానికి ఎమ్మార్పీఎస్ నాయకుల పరామర్శ

*భూపాలపల్లి, జనవరి 23, ప్రభాతవార్త:* భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కు చెందిన రేణుకుంట్ల నరేష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయాడు. వారి కుటుంబాన్ని గురువారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ కోర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల బాలికల పాఠశా లను సందించిన ఐసిడిఎస్ డైరెక్టర్ నిర్మలా కాంతి వెస్లీ

**రాత్రి పాఠశాల విద్యార్థులతో బస**

*చిట్యాల, జనవరి 23 ప్రభాత వార్త:*



బాలికలకు అందించే మెనూ నాణ్యతతో అందిం చాలని రా ష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ నిర్మల కాంతి వెస్లీ అన్నారు. గురు వారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ని రాష్ట్ర ఐసీడీఎస్ డైరెక్టర్ నిర్మల కాంతి వెస్లీ, ఐఏఎస్ సం దర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సి పల్ బిక్షపతి ఆధ్వ ర్యంలో విద్యా ర్థినిలు నిర్మల



కాంతి వెస్లీకి స్వాగతం పలి కారు. ఈ సంద ర్భంగా గురు కుల వసతి గృ హం పరి సరా లు, వంట గదు లను స్టోర్ రూం లను పరిశీ లించారు. విద్యార్థులకు వం డించే కూరలలో కారం ఎక్కువ ఉన్నందున వాటిని తగ్గించా లని సిబ్బందికి ఆమె సూచిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలో నూత నంగా ప్రవేశపెట్టిన మెనూ అ మలు తీరుపై తను వసతి గృహాన్ని సందర్శించి నట్లు పేర్కొన్నారు.రాత్రి హాస్టల్లోనే భోంచేసి, వస తి గృహంలో నిద్రించి గురు కులంలో బాలి కలు ఎదు ర్కొం టున్న మౌలిక సదుపాయాల కల్పన విషయా లను తెలు సుకొని రాష్ట్ర ప్రభు త్వానికి నివేదిక అందజేయ నున్నట్లు నిర్మల కాంతి వెస్లీ తెలిపారు. ఆమె వెంట జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య, తహసిల్దార్ నల్లబెల్లి హేమ, ఎంపీడీవో జయశ్రీ, సిడిపివోలు మల్లీశ్వరి, శ్వేత, సూపర్వైజర్ జయప్రద ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## టీబీజీకేఎస్ మైనింగ్ స్టాఫ్ ఇంఛార్జిగా చీకటి వంశీ

*కోల్ బెల్ట్, జనవరి 23, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని రెడ్డి కాలనీకి చెందిన చీకటి వంశీ స్థానిక కేటీకే 5 గనిలో జె ఎస్ ఈ టి గా విధులు నిర్వహిస్తున్నాడు గత కొంత కాలంగా టీబీజీకేఎస్ లో క్రియాశీలకంగా పని చేస్తున్నారు. ఈ మేరకు తన సేవలను గుర్తించి తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం మైనింగ్ స్టాఫ్ ఇన్చార్జిగా నియమించడం జరిగిందని ఏరియా ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య తెలిపారు. నా నియామకమును సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

# కురవిలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్

**కురవి,జనవరి23,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ గురువారం కురవిలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మండలంలోని బలపాల పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేసి ఔట్‌పేషంట్ విభాగాన్ని పరిశీలించారు. అదేవిధంగా డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ప్రతిరోజు ఆసుపత్రికి ఎంతమంది వస్తున్నారు, ఆసుపత్రికి సంబందించి వాహనాలు ఎన్ని ఉన్నాయి, ఎలా పనిచేస్తున్నాయని, ఆసుపత్రిలో త్రాగునీటి వసతి, ప్రసూతి సేవా విభాగాలను పరిశీలించి



వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ థియేటర్, మందుల విభాగాలను తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు అయ్యేలా చూడాలన్నారు. రోగులతో మాట్లాడి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భూగర్భ జలాల నాణ్యతపై అవగాహన

**బయ్యారం,జనవరి23,ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలోని కొత్తపేట గ్రామ పంచాయతీలో భూగర్భ జలాల నాణ్యతపై నేషనల్ హైడ్రాలజి ప్రాజెక్ట్‌లో భాగంగా షేర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా భూగర్భ జలశాఖ అధికారి వేముల సురేష్ పాల్గొని మాట్లాడుతూ సంచార నీటి నాణ్యత ప్రయోగశాల వాహనం రాష్ట్రంలో పిజోమీటర్స్ లేని గ్రామాలను ఎంపిక చేసి అక్కడ నీటి నాణ్యతను పరీక్షించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ పోలాల్లో నీటి నమూనాలు సేకరించి అక్కడే పరీక్షలు నిర్వహించారు. సంచార ప్రయోగశాల వాహనం ద్వారా జిల్లాలో 25-30నీటి నమూనాలు సేకరించినట్లు తెలిపారు. భూగర్భ జలాలలోని లవణాలు, ఫ్లొరైడ్, నైట్రేట్, ఫిహెచ్, సల్ఫర్ ఎంత మోతాదులో ఉన్నాయనే విషయాన్ని అక్కడికక్కడే సేకరించి వ్యవసాయానికి ఉపయోగకరంగా ఉన్నాయా లేవా అనే విషయాన్ని రైతులకు వివరించారు. అధిక ఎరువుల వాడకం వల్ల నష్టాలు, పంటమార్పిడి లాభాలు, వర్షపు నీటి సంరక్షణ పద్ధతులు, ఇంకుడు గుంతల వల్ల లాభాలు, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భ జలాల వినియోగంపై వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, అసిస్టెంట్ జియో ఫిసిస్ట్ శ్రీనివాస్, అసిస్టెంట్ హైడ్రో జియాలజిస్ట్ స్నేహ, పంచాయతీ కార్యదర్శి రాజేష్, షేర్ సేవా సంస్థ ప్రతినిధి వసుంధర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**మహబూబాబాద్ రూరల్,జనవరి23,ప్రభాతవార్త:**

భగత్‌సింగ్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గురువారం నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్టడీ సర్కిల్ అధ్యక్షుడు కళ్లెం వీరారెడ్డి మాట్లాడుతూ జననం తప్ప మరణం లేని వ్యక్తి, అసలైన స్వతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. మీ రక్తాన్ని నాకు ఇవ్వండి నేను దేశానికి స్వాతంత్ర్యం తెస్తానని యువకులను చైతన్యపరిచి జాతీయ ఉద్యమం వైపు నడిపించి మహనీయడని అన్నారు. వారి ఆశయాల సాధనకై నేటి యువత కృషిచేయాలన్నారు. ప్రధాన కార్యదర్శి తండా సదానందం, ఎస్.గోవర్ధన్, కొమిరె ఉప్పలయ్య, సైదులు రెడ్డి, శ్రీనివాస్, వీరస్వామి, ఆకుల రాజు, గంగాధర్, సుధాకర్, రామన్న, రవీందర్, శరత్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బయ్యారంలో జరిగే గ్రామసభను సద్వినియోగం చేసుకోండి

**బయ్యారం,జనవరి23,ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని బయ్యారం పంచాయతీ కార్యాలయంలో నేడు నిర్వహించే గ్రామ సభను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని 8వ వార్డు మాజీమెంబర్ పొతుగంటి సుమన్ గురువారం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే గ్రామ సభలో ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డు, రైతుబంధు పథకాలకు ధరఖాస్తు చేసుకొవాలని తెలిపారు. లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందవద్దని ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ప్రజాపాలన 18వ వార్డు సభలో రచ్చ

**మహబూబాబాద్,జనవరి23,ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజాపాలన వార్డుసభలో భాగంగా గురువారం 18వ వార్డులో నిర్వహించిన వార్డు సభ రసాబసగా సాగింది. అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్‌కార్డుల లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించే క్రమంలో ప్రజలు తమ పేర్లు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులను ప్రశ్నించారు. దీంతో కొంతసేపు ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ప్రజా ప్రతినిధుల బంధువులకే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు వచ్చాయని పలువురు ఆరోపించారు. గతంలో సంక్షేమ పథకాలు పొందిన వారికే మళ్లీ పథకాలు లభించాయని అంతేగాకుండా సంపన్నవర్గాల వారికే పథకాలు వచ్చాయని సభకు వచ్చిన ప్రజలు మండిపడ్డారు. లబ్ధిదారుల జాబితాను ఇందిరమ్మ కమిటీలో చర్చించి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉండగా అవేమి పట్టించుకోకుండా జాబితాను చదివి వినిపించారని నిజమైన అర్హులకు పథకాలు అందలేదని వారు ఆరోపించారు. సభలో ఘర్షణ వాతావరణం చోటుచేసుకోగా పోలీసులు సద్దుమనిగించారు. దీంతో వచ్చిన ప్రజల నుండి ధరఖాస్తులను యదావిదిగా తీసుకొని సభను కొనసాగించారు.

## కుక్కల దాడిలో 15గొర్రెలు మృతి

**బయ్యారం,జనవరి23,ప్రభాతవార్త:**



మండలకేంద్రంలోని జగ్గుతండా గ్రామపంచాయతీ పరిధిలోని నేతాజి కాలనీలో గురువారం తెల్లవారు జామున 15గొర్రెలను కుక్కలు దాడిచేసి చంపినట్లు బాధితుడు నాసర్ల వీరన్నయాదవ్ తెలిపారు. గ్రామంలో మునుపెన్నడూ లేనివిధంగా కుక్కలు పెరిగిపోయాయని కుక్కల దాడికి జీవాలు మృతిచెందాయని ఆవేదన వ్యక్తం చేశారు. మృతిచెందిన గొర్రెల విలువ సుమారు 1లక్ష 50వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. చనిపోయిన జీవాలను పశువైద్యులు శవపంచనామ చేయనున్నట్లు చెలిపారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

**మహబూబాబాద్ టౌన్,జనవరి23,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా కోర్టులో గురువారం ఇంచార్జ్ జిల్లా జడ్జి డి.రవీంద్రశర్మ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి ఎం.క్రాంతి కుమార్, పొలపల్లి శ్రీనివాస్, వెంకటరెడ్డి, మోబిన్ అహ్మద్, స్వరూప, శివకుమార్, నిరీక్షణ, విరునాయక్, శ్రీనివాస్, ఝాన్సీ, రుచిత, స్వాతి, శైలజ, సంతోష్, అనిల్, అమరేందర్, వెంకన్న, అనిత, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌హెచ్‌పిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మహబూబాబాద్ టౌన్,జనవరి23,ప్రభాతవార్త:**



ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు తేజావత్ బెల్లయ్యనాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్ ఆదేశాల మేరకు టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ 15వ వార్డు సుందరయ్య నగర్ తండాలో గురువారం ఎల్‌హెచ్‌పిఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ నాయకులు బెల్లయ్యనాయక్ ఆధ్వర్యంలో అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ గిరిజన లంబాడిలను చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. మా తండాలో మా రాజ్యం సాదించుకోవడం, ఎస్టి రిజర్వేషన్ పెంపు, గిరిజన జాతి సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ లంబాడిల భాష గోరు బోలిని రాజ్యాంగంలో చేర్చాలంటూ లంబాడి యువతను విద్య, ఉద్యోగ రంగాల్లో చైతన్య పరుస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భూక్య రమేష్, పట్టణ అధ్యక్షులు మూడు రవి, బోడ రాము, సంతోష్, విజయ్, అమ్మి, రాధ, బుజ్జి, వెన్నెల, ప్రమీల, కాంతి తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య లేకుండా చూడాలి

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

**మహబూబాబాద్,జనవరి23,ప్రభాతవార్త:**

రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మానుకోటలో నీటి సమ్యల లేకుండా చూడాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గ రైతులు, ప్రజలు నీరు లేక పొలాలు ఎండిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నీటి సరఫరా సరిగా జరుగడంలేదని అధికారులను హెచ్చరించారు. రైతులకు ఎలాంటి సమస్య లేకుండా నీటి సరఫరా అయ్యేలా చూడాలన్నారు. రైతులు సమస్యలతో వస్తే తక్షణమే స్పందించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఆర్ఎస్‌పి, డిబియం-48 వాటర్ సప్లై అధికారులు పాల్గొన్నారు.



# గ్రామసభలో గందరగోళం

## కాంగ్రెస్ వర్సెస్ టిఆర్ఎస్

ఇనుగుర్తి,జనవరి 23, ప్రభాతవార్త




మండల కేంద్రంతోపాటు మండలంలోని చిన్ననాగారం గ్రామసభలను గురువారం నిర్వహించారు. ఇనుగుర్తి రైతు వేధికలో నిర్వహించిన గ్రామసభ మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి అద్యక్షతన ఏర్పాటు చేయగా, ఏఈఓ బాస్కర్ రైతు భరోసా పథకంలో అనర్హుల జాబితాను చదివి వినిపించారు. అనంతరం ఫీల్డు అసిస్టెంట్ ఆత్మీయ భరోసాకు సంబందించిన పెర్లు చదువుతుండగా ప్రారంభమైన అందోళన సభ పూర్తయ్యే వరకు కొనసాగింది. దాదాపు 1వెయ్యి మంది ఉపాధి కూలీలు ఉండగా, కేవలం 90మంది పేర్లు మాత్రమే రావడం, అందులో భూస్వాముల పేర్లు ఉండటంతో పెద్దఎత్తున హాజరైన మహిళలు అసంతృప్తి వ్యక్తం చేస్తూ అధికారులను నిలదీసి, అర్హులను మాత్రమే ఎంపిక చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో 7వందల మంది ధరఖాస్తు చేసుకోగా అందరి జాబితాను చదివడంతో కాంగ్రెస్ వర్సెస్ టిఅర్ఎస్ కార్యకర్తల మధ్య అలజడితో పరిస్దితి తారుమారు కాగా ఎస్సై మురళిధర్‌రాజు జోక్యంతో సద్దుమనిగింది. రేషన్‌కార్డుల విషయంలో 4వందల మంది ధరఖాస్తు చేసుకోగా 70మంది జాబితా మాత్రమే రావడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. చెరువు శిఖం, నీటి మునిగే భూములతో రైతు భరోసా పథకం కొల్పోగా, వారికి ఆత్మీయ భరోసా రూ. 12వేలు ఇవ్వాలని పలువురు బిఅర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిటి ఆకుల రవి, పిఏసిఎస్ ఛైర్మెన్ దీకొండ వెంకన్న, ఏఓ మహేందర్, ఏఈఓ బాస్కర్, జిపి కార్యదర్శి లక్ష్మికాంత్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులను నిలదీసిన తండావాసులు

తొర్రూరు,జనవరి 23,ప్రభాతవార్త



పలు పథకాలకు లబ్ధిదారుల ఎంపికకై చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ గ్రామసభలు రసాభాసగా మారుతున్నాయి. గురువారం మండంలోని భోజ్యాతండా, ఈదులకుంట తండా పంచాయతీలో నిర్వహించిన గ్రామసభ స్థానికుల నిరసనల మధ్య రసాభాసగా కొనసాగింది. ప్రజాపాలన, మీ సేవ సహా ఇతర మార్గాల ద్వారా ఇప్పటికే స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా అర్హుల జాబితాను తయారు చేసి గ్రామసభల్లో ప్రదర్శించారు. అధికారులు జాబితాను చూపించి లబ్ధిదారుల పేర్లు చదివిన వెంటనే తఅర్హులు ఆగ్రహావేశాలకు లోనయ్యారు. ఆ జాబితాలో తమలాంటి అర్హుల పేర్లు లేకుండా ఇప్పటికే పథకాలు పొందిన అనర్హులు పేర్లు ఎలా ఉన్నాయంటూ అధికారులను నిలదీశారు. అర్హతలు ఉన్నా గతంలోనూ దరఖాస్తు చేసుకున్నా జాబితాలో పేర్లు రాలేదని, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులనే లబ్ధిదారులుగా ఎంపిక చేశారని ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేశారు. రేషన్ కార్డులు, రైతుభరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం నిర్వహించిన గ్రామసభలు ఇప్పుడు ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి, ఆవేదన, ఆగ్రహాన్ని బట్టబయలు చేసాయి. ఇందిరమ్మ ఇండ్లకు అనర్హులను ఎంపిక చేశారని, రుణమాఫీ, ఫించన్లు అందడం లేదని, మహాలక్ష్మి డబ్బులను ఎప్పుడు పంపిణీ చేస్తారని అధికారులు, ప్రజాప్రతినిధులపై ఆయా గ్రామస్తులు ప్రశ్నల వర్షం కురిపించడమే కనిపించింది. జాబితాలను మళ్లీ సర్వే చేసి తయారు చేయాలన్న డిమాండ్ సర్వత్రా వినపించింది. నిరసనలు. నిలదీతలు, ఆందోళనలతో అధికారులు తలలుపట్టుకున్నారు. ప్రజలకు సమాధానం చెప్పలేక మధ్యలోనే సభలను నిలిపివేసి వెనుదిరిగారు. ఈ గ్రామ సభలో డిప్యూటీ తహసిల్దార్ నరసయ్య, ప్రత్యేక అధికారి శ్యాంకుమార్, ఏఎస్ఓ చంద్రశేఖర్, ఏఈఓ వినయ్ వర్మ పాల్గొన్నారు.

## బిఅర్ఎస్ నాయకుని మృతి,పలువురు నివాళ్ళు

ఇనుగుర్తి,జనవరి 23, ప్రభాతవార్త

మండలంలో బిఅర్ఎస్ పార్టీ వ్యవస్దాపక నాయకులు, అయ్యగారిపల్లి గ్రామవాసి దొమ్మటి బిక్షం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందటంతో పలువురు బిఅర్ఎస్ నాయకులు పార్ధివా దేహన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ కార్యమ్రంలో పార్టీ గ్రామశాఖ అద్యక్షులు చంద్రయ్య, పిఏసిఎస్ ఛైర్మెన్ దీకొండ వెంకన్న, మండల వర్కింగ్ అద్యక్షులు మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు దార్ల రాంమూర్తి, మామిడి శోభన్ నాయకులు పింగిలి శ్రీనివాస్, జి వెంకన్న. నాగన్న, టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ప్రజాపాలన సభలు

తొర్రూరు,జనవరి 23,ప్రభాతవార్త



తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 7,11,15వ వార్డులలో మున్సిపల్ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన ప్రజా పాలన సభలు ప్రశాంత వాతావరణంలో కొనసాగడం జరుగుతుందని అతధికారులు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పుట్టల శాంతి కుమార్, ఛైర్మన్ రామచంద్రయ్య, కౌన్సిలర్ కొలుపుల శంకర్, సంయుక్తంగా మాట్లాడుతూ నేటితో ప్రజాపాలన సబలు ముగియనున్నాయని దరఖాస్తుదారులు గతంలో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు, తమ పేర్లు రానివారు ఎలాంటి ఆందోళనలకు, ఇబ్బందులకు గురికాకుండా ప్రజాపాలన సభ ద్వారా నిజమైన లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం, నూతన రేషన్ కార్డుల కోసం, ఇతర సంక్షేమ పథకాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని పిలుపినిచ్చారు. పేర్లు రానివారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని తర్వాత నిర్వహించే గ్రామ సభలలో వారికి కూడా అన్ని సంక్షేమ పలాలు ప్రభుత్వం అందజేయుటకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కర్నే జ్యోతి నాగరాజు, ఎన్నమనేని శ్రీనివాసరావు, మనోహర్ ఇందిరమ్మ కమిటి సభ్యులు వివిధ వార్డులకు సంబంధించిన లబ్ధిదారులు, మున్సిపల్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ

చిన్నగూడూరు,జనవరి 23, ప్రభాతవార్త



మండలంలోని మన్నెగూడెం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలో ఇరువర్గాల మధ్య మాటామాట పెరిగి దాడులకు పాల్పడ్డారు. మొదటగా గ్రామసభ ప్రారంభం కాగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేలో అధికారులు మాట్లాడుతుండగా రేషన్‌కార్డులో ఆన్‌లైన్, మాన్యువల్‌లో ధరఖాస్తు చేసుకునే విధాన తారతమ్యంగా ఉండడంతో అధికారులను ప్రజలు ప్రశ్నిస్తుండగా స్థానిక కాంగ్రెస్ నాయకుడు బిఆర్ఎస్ నాయకుడపై చేయి చేసుకున్నాడు. దీంతో కొద్దిసేపు ఘర్షణ వాతావరణం ఏర్పడింది. మళ్లీ బిఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ నాయకులపై చేయి చేసుకున్నాడు. పోలీసులను ఇరువర్గాలను చెదరగొట్టారు. గ్రామస్థులు లబ్ధిదారుల జాబితాలో నిజమైన అర్హుల పేర్లు రాలేదని అధికారులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి టిడి శ్రీనాథ్, మండల అభివృద్ధి అధికారి రామారావు, గ్రామ పంచాయతీ అధికారి సాగర్, వ్యవసాయ అధికారి తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా మండలంలోని విస్సంపల్లి మంచ్యతండా గ్రామపంచాయతీలో ప్రజాపాలన గ్రామసభలు జరిగాయి. ఈ సభలో కూడా నిజమైన లబ్ధిదారుల పేర్లు రాలేదంటూ గ్రామసభల్లో ప్రభుత్వ అధికారులను ప్రజలు ప్రశ్నించారు.

# తొర్రూరు వార్త

## ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం

తొర్రూరు,జనవరి 23,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన గ్రామసభలను పెట్టి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి విమర్శించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ గృహ నిర్మాణం రేషన్ కార్డుల జారీ తదితర సంక్షేమ పథకాల అమలుకు గ్రామసభలకే సర్వాధికారాలు అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించిన అమలు కావంటం లేదని అన్నారు. గ్రామసభలు పేరుకే నిర్వహిస్తూ లబ్ధిదారుల ఎంపిక జరగకుండా పైన నిర్ణయిస్తారు. అంటూ అధికారులు ప్రజలను గందరగోళ పరుస్తున్నారని ఆరోపించారు. లక్షలాదిమంది పేద దళితులు గిరిజనులు బడుగు బలహీన వర్గాల ప్రజలు కొండంత ఆశతో ఎదురు చూస్తుంటే నిర్దిష్టమైన విధివిధానాలను రూపొందించకుండా ప్రజలను మోసం చేయడం సరికాదని తెలిపారు. కొన్ని గ్రామాలలో అధికార పార్టీ నేతలే నిరసన తెలియజేస్తున్న ప్రభుత్వం పట్టంచుకపోవడం సిగ్గుచేటని అన్నారు. వీరన్న, యాకయ్య, పుల్లయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల అభ్యున్నతికి కృషి

తొర్రూరు,జనవరి 23,ప్రభాతవార్త



దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు సిడిపిఓ కమలాదేవి అన్నారు. గురువారం డివిజన్ కేంద్రలోని రైతు వేదికలో దివ్యాంగులు వయవృద్ధులకు సహాయ ఉపకరణాల ఎంపికపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ దివ్యాంగులను మానవతా దృక్పథంతో చూడాలని, వారికి చేయూత అందించేందుకు కృషి చేయాలని కోరారు. దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో వివక్షకు గురవుతున్న దివ్యాంగులు వయోవృద్ధులను ఆదరించాలని కోరారు. ఉపకరణాల సాయంతో వయోవృద్ధులు దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం పెంపందుతుందని తెలపారు. ఏ సిడిపిఓ విజయలక్ష్మి, సూపర్వైజర్లు శ్రీదేవి మల్లీశ్వరి సునీత నాగమణి, శోభ, విజయ, సిబ్బంది వెంకన్న, బిక్షపతి, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ,మాజీ ఎంపి,మాజీ ఎమ్మెల్యేలను మర్యాధ పూర్వకంగా కలిసిన సర్పంచ్ అభ్యర్థి

నెల్లికుదురు,జనవరి 23, ప్రభాతవార్త



రాబోవు స్దానిక సంస్ధల ఎన్నికల్లో మండల కేంద్రం నెల్లికుదురు ప్రజలకు సేవ చేయడానికిగాను తాను బిఅర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్‌గా నిలపడటానికి ముందకొస్తున్న క్రమంలో పార్టీ పెద్దలను, మర్యాధ పూర్వకంగా కలిసి వారి అశీస్సులు తీసుకుంటున్నట్లు మండల కేంద్రానికి చెందిన పార్టీ నాయకులు వీరగాని మల్లేషం గౌడ్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ మహాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్‌ను క్యాంఫ్ కార్యాలయంలో, బిఅర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపి మాలోతు కవితను క్యాంఫ్ కార్యాలయంలో, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావును ఎమ్మెల్సీ క్యాంఫ్ కార్యాలయాలలో వేర్వేరుగా కలుసుకుని వారి అశీస్సులు తీసుకుని ముందుకు పోతున్నామని, పెద్దల అశీస్సులు తమపై ఉంటాయని తాను భావిస్తున్నట్లు తెలిపారు.

# లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ

## గూడూరు గ్రామసభలో తహసిల్దార్

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల మధ్య వాగ్వివాదం


*గూడూరు, జనవరి 23, ప్రభాతవార్త*




ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గూడూరు తహసిల్దార్ శ్వేత అన్నారు. స్థానిక గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో తహసిల్దార్ పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మభరోసా, రైతుభరోసా పథకాలతో పాటు రేషన్ కార్డుల కొరకు ప్రజాపాలన గ్రామసభలో ధరఖాస్తు చేసుకున్న వారి అర్హతలను గుర్తించేందుకు నిర్వహించిన సర్వే ప్రకారం వచ్చిన పేర్లను మాత్రమే గ్రామసభల్లో చదివి వినిపించడం జరుగుతున్నదని, ఈ పథకాలకు అర్హత కలిగి ఉండి జాబితాల్లో పేర్లు రాని వారు తిరిగి ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గూడూరు గ్రామపంచాయతి పరిధిలో ఇందిరమ్మఇళ్లు, రేషన్‌కార్డుల కొరకు ధరఖాస్తులు చేసుకొని అర్హులుగా గుర్తించిన వారి పేర్లను కార్యదర్శి అశోక్ గ్రామసభలో చదివి వినిపించారు. పేర్లను చదివి వినిపించిన అనంతరం బిఆర్ఎస్‌పార్టీ నాయకుడొకరు మైకు తీసుకొని మాట్లాడిన క్రమంలో సభలో ఉన్న కాంగ్రెస్ నాయకులు అభ్యంతరపెట్టడంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. స్వల్పంగా తోపులాటకూడా చోటు చేసుకోవడంతో అక్కడే ఉన్న పోలీసులు ఇరు వర్గాలను వారించే ప్రయత్నం చేసారు. గొడవ జరుగుతున్న విషయం తెలుసుకొని అక్కడికి చేరుకున్న ఎస్ఐ గిరిధర్‌రెడ్డి గ్రామసభలో గొడవలు పడవద్దని, సామరస్యంగా వ్యవహరించాలని కోరడంతో గొడవ సద్దుమణిగింది. ఆ తర్వాత యదావిధిగా గ్రామసభ కొనసాగగా ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రైతు భరోసాకు సంబంధించి నివేదికలు చదివి వినిపించిన తర్వాత సభను ముగించారు. ఆ తర్వాత ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, ఆత్మీయభరోసా, రైతుభరోసా పథకాల ద్వారా లబ్ధి కొరకు మరోసారి ప్రజలు ఇచ్చిన ధరఖాస్తులను స్వీకరించారు. ఈ గ్రామసభలో సిఐ సూర్యప్రకాష్, ఆర్ఐ మల్లయ్య, ఎఇవో వినయ్, ఎఫ్ఎ సదయ్య పాల్గొన్నారు. ఇదిలా ఉండగా గురువారం మండలంలోని కోబల్‌తండా, భూపతిపేట, వెంగంపేట, జగన్నాయకులగూడెం, కొల్లాపురం, తీగలవేణి, నాయకపల్లి, రాజనపల్లి, బొల్లెపెల్లి గ్రామాలలో కూడా ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించగా ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ ఎ సత్యనారాయణ, డిటి కోమల, ఎఇలు అఖిల్, శేఖర్, హెచ్ఎం ఫరూఖ్, పశువైద్యాధికారి రాములు నేతృత్వంలో అధికారుల బృందాలు పాల్గొన్నాయి.

# ఆర్థికసాయమే ప్రశ్నార్థకం

*గూడూరు, జనవరి 23, ప్రభాతవార్త*



ఇటీవలే కంబోడియాలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ప్యారాత్రోబాల్ పోటీల్లో పాల్గొని స్వర్ణం సాధించిన క్రీడాకారిణి భాగ్యకు మళ్లీ మరో అవకాశం లభించింది. ఈ సారి ప్రపంచ పారాత్రోబాల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రథమ ఏసియన్ పారాత్రోబాల్ క్రీడకు భాగ్య ఎంపికైంది. గూడూరులోని గొల్లగూడెం ప్రాంతానికి చెందిన దివ్యాంగ క్రీడాకారిణి దయ్యాల భాగ్య పారాత్రోబాల్, పారా వాలీబాల్ క్రీడల్లో తనకంటు ప్రత్యేక ముద్ర వేసుకుంది. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పోటీల్లో పాల్గొని విజయం సాధించిన భాగ్య ఇటీవల కంబోడియాలో నాలుగు దేశాల జట్ల మధ్య జరిగిన పారాత్రోబాల్ పోటీల్లో భారతదేశం జట్టులో ఒకరుగా పాల్గొన్న భాగ్య స్వర్ణ పతకం సాధించింది. అయితే ఈ క్రీడల నిర్వహణకు, క్రీడాకారుల రవాణా ఖర్చులకు సంబంధించి ప్రభుత్వాల నుండి ఆర్థికసాయం అందని పరిస్థితుల్లో క్రీడాకారులే తమ స్వంత ఖర్చులతో ఈ పోటీల్లో పాల్గొనాల్సిన పరిస్థితి ఉంది. ఈ క్రమంలో గతంలో మండలానికి చెందిన పలువురి సహాయసహకారాలతో కంబోడియాలో జరిగిన పోటీలకు వెళ్లిన భాగ్య మళ్లీ ఏసియన్ పారా త్రోబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైనప్పటికీ ఖర్చుల వ్యవహారం ఎప్పటిలాగే మెడకు పడనుండడంతో ఈ పోటీల్లో పాల్గొనడం ప్రశ్నార్థకంగా మారింది. ఏసియన్ చాంపియన్‌షిప్ పోటీలు కూడా కంబోడియాలోనే వచ్చే మార్చి 28 నుండి మూడు రోజుల పాటు జరగనున్నాయి. ఈ పోటీల్లో పాల్గొనేందుకు వెళ్లాలంటే వీసా, విమాన ప్రయాణ చార్జీలు, హోటల్ బస తదితరాల కొరకు క్రీడాకారులే ఒక్కొక్కరు రూ.89 వేలు భరించాలని సెలెక్షన్ కమిటి కోరింది. ఇందులో దాదాపు సగం మొత్తాన్ని 25వరకు చెల్లించి తమ పేరు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కండీషన్ పెట్టడంతో భాగ్య ఆర్థికసాయం కొరకు ఎవరిని ఆశ్రయించాలన్న మీమాంసలో పడిపోయింది. ఇటీవల తాను బంగారు పతకం సాధించిన విషయాన్ని తెలుసుకొని అభినందనలు తెలిపిన వారిలో పలువురు ప్రముఖులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఉన్నప్పటికీ వారి నుండి తనకు సాయమందేనా అంటూ ఆలోచనలో పడింది. పారా క్రీడాకారిణిగా క్రీడల్లో ప్రతిభను ప్రదర్శిస్తున్నా ఆమెను వెంటాడుతున్న పేదరికం వల్ల అంతర్జాతీయ క్రీడల్లో అవకాశం వచ్చినప్పటికీ డబ్బు లేమి భాగ్యకు అడ్డంకిగా మారుతున్నది. కేవలం దాతలు కాకుండా ఈసారి ప్రభుత్వ పెద్దలు, ప్రభుత్వం ఈ క్రీడాకారిణికి చేయూతనిచ్చి ప్రోత్సహించాలని మండల వాసులు, క్రీడాభిమానులు కోరుతున్నారు.

# స్థానిక ఎన్నికల కొరకే పథకాల హడావిడి

*గూడూరు, జనవరి 23, ప్రభాతవార్త*

ముందున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన గ్రామసభల పేరుతో హడావిడి చేస్తున్నదని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చలేకపోతున్నదని బిఆర్ఎస్‌పార్టీ మండల కార్యదర్శి నూకల సురేందర్ విమర్శించారు. గూడూరులో స్థానిక పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పథకాల అమలులో ప్రభుత్వ పరంగా సరైన స్పష్టత లేక నేడు లబ్ధిదారులు అడుగుతున్న ప్రశ్నలకు అధికారులు, అధికారపార్టీ నాయకులు సమాధానాలు ఇవ్వలేని స్థితిలో ఉన్నారన్నారు. స్థానిక ఎన్నికల్లో కేవలం ఓట్లు దండుకోవడమే లక్ష్యంగా ఇది కొనసాగుతున్నది తప్ప సామాన్యుడికి న్యాయం జరిగే పరిస్థితి లేదన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేంతవరకు తమ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చీదురు వెంకన్నతో పాటు మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు రహీంపాషా, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# కామన్‌డైట్ మెనూను అమలు చేయాలి

## జెబిపి పాఠశాలను సందర్శించిన ఎసి

*కేసముద్రం, జనవరి 23, ప్రభాతవార్త*



ప్రభుత్వం ప్రకటించిన నూతన కామన్‌డైట్ మెనూను పకడ్బందిగా అమలు చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ఆదేశించారు. కేసుమద్రంలోని జ్యోతిబాపూలే బాలికల గురుకుల విద్యాలయాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గురుకులం స్టోర్‌రూమ్స్, కిచెన్ గదులు, తరగతి గదులు, టాయిలెట్స్, విద్యాలయ పరిసరాలను అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్యాభోధన అందించాలన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పట్ల జాగ్రత్తలు సూచించాలన్నారు. ప్యూరిఫైడ్ వాటర్‌ను మాత్రమే విద్యార్థులకు త్రాగునీరుగా అందించాలని ఆదేశించారు. షెడ్యూలు ప్రకారం విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయిస్తూ, మానసిక వికాస తరగతులు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించాలన్నారు. అడిషనల్ కలెక్టర్ వెంట ఎంపిడిఓ క్రాంతి పాల్గొన్నారు.

# ఆదివాసీలకు అత్యధికంగా ఇళ్లు ఇవ్వాలి

*గూడూరు, జనవరి 23, ప్రభాతవార్త*

ఎజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఇతర సంక్షేమ పథకాలను ఆదివాసీలకు అత్యధికంగా కేటాయించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ప్రతినిధులు దారం నరేష్, పెనక వెంకటేష్‌లు డిమాండ్ చేసారు. ఎజెన్సీ ప్రాంతాల్లో గిరిజన చట్టాలను అమలు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారన్నారు. దీని వల్ల ఆదివాసీ కుటుంబాలు అనేక రకాలుగా నష్టపోతున్నాయన్నారు. అదేవిధంగా ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలిగించాలన్నారు. వలస గిరిజనేతరులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయవద్దని కోరారు.

# గౌడ సంఘానికి ఆర్థికసాయం


*కేసముద్రం, జనవరి 23, ప్రభాతవార్త*



మండలంలోని ఇంటికన్నె గ్రామానికి చెందిన గౌడ సంఘం ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టకు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర రూ.లక్ష ఆర్థికసాయమందించారు. ఈమేరకు ఆ గ్రామ గౌడ సంఘ నాయకులు హైదరాబాద్‌లో గురువారం రవిచంద్రను కలిసి చేసిన విజ్ఞప్తి మేరకు ఆయన ఆర్థికసాయమందించారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్టకు రవిచంద్రను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పెదగాని వెంకటేశ్వర్లు, యాకయ్య, బాలజగన్, సందీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మా మీసేవా కేంద్రం మాకే కావాలి

*కేసముద్రం, జనవరి 23, ప్రభాతవార్త*




మహమూద్‌పట్నం పేరుమీద మంజూరైన మీసేవా కేంద్రాన్ని అదే గ్రామానికి తరలించాలని మండలంలోని మహమూద్‌పట్నం గ్రామస్తులు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు గురువారం కేసముద్రం తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసారు. మహమూద్‌పట్నం గ్రామంలో ఏర్పాటు చేయాల్సిన మీసేవా కేంద్రాన్ని మండల కేంద్రంలో నిర్వహిస్తున్నారని, దీంతో తమ ప్రాంతవాసులు మీసేవ అవసరాల కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు.

# టిజి ఎ టి యఫ్ క్యాలెండర్ఆవిష్కరణ

*ఆవిష్కర ణకొత్తగూడ జనవరి 23 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం నందు మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా గురువారం టిజి ఎ టి యఫ్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో టిజి ఎ టి యఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన బిక్షం, జిల్లా కార్యదర్శులు డాక్టర్ పులుసం సాంబయ్య, గట్టి సమ్మయ్య, కొత్తగూడ మండలం అధ్యక్షులు తురస భూమయ్య, గంగారం మండలం అధ్యక్షులు చుంచ మహేందర్, ఎ టి యఫ్ సభ్యులు దనసరి నారాయణ, సిద్దబోయిన లచ్చయ్య, కల్తీ మల్లయ్య గారు, యం ఆర్ సి స్టాఫ్ సి యచ్ సరిత, ఎంపెల్లి రమేష్ లు పాల్గొన్నారు.



# జేఎన్ఎస్ స్టేడియాన్ని సందర్శించిన ..కలెక్టర్ ప్రావీణ్య

ప్రభాతవార్త సుబేదారి :

హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియాన్ని కలెక్టర్ పి.ప్రావీణ్య గురువారం సందర్శించారు. ఇంతకు ముందు స్టేడియం ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సందర్శించగా స్టేడియంలో మౌలిక వసతుల సదుపాయాల కల్పన కృషి చేయాలని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే స్పందించారు. మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు అధికారులు తయారు చేయగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టేడియంలో కలియతిరిగారు. అలాగే జేఎన్ఎస్ ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్, జిమ్నాస్టిక్ హాల్ ను సందర్శించారు. హనుమకొండ డివైఎస్ఓ గుగులోత్ అశోక్ కుమార్ కలెక్టర్ కు స్టేడియంలోని మౌలిక వసతులపై వివరించారు. మొదట స్విమ్మింగ్ పూల్ లో కావలసిన మైనర్ రిపేర్ లపై వివరించారు. స్విమ్మింగ్ పూల్ గేటు ఎదుట నీరు నిలవకుండా కల్వర్టు ఏర్పాటు చేయాలని, సీసీ రోడ్డు కూడా ఏర్పాటు చేయాలని ఇంజనీర్లకు సూచించారు. అనంతరం ఇండోర్ స్టేడియంలోని బ్యాడ్మింటన్ కోర్టుకు కావలసిన రిపేర్ లపై డి వైఎస్ఓ అశోక్ కుమార్ కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిమ్నాస్టిక్ హాల్ ను తనిఖీ చేశారు. అలాగే నూతనంగా ఏర్పాటు చేస్తున్న రెజ్లింగ్, కబడ్డీ ఇండోర్ స్టేడియం పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. క్రీడాకారుల కోసం టాయిలెట్ల ఏర్పాటుతో పాటు మౌలిక వసతులపై తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ హనుమకొండలో క్రీడల అభివృద్ధి కోసం అన్ని వర్గాలతో సమావేశం నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు, కోచ్ లు, సిబ్బంది పాల్గొన్నారు.





# వరంగల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

## రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ

## నియోజకవర్గం లోని డివిజన్ లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు.....

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త

వరంగల్ (తూర్పు) నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ తెలిపారు. గురువారం నియోజక వర్గ పరిధి లోని 22 వ డివిజన్ మర్రి వెంకటయ్య కాలనీ లో ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఏ )నిధులు రూ.2 కోట్ల 60 లక్షల తో 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.50 లక్షల తో చేపట్టనున్న సి సి రోడ్ లు డ్రైనేజీ పనులకు 35 వ డివిజన్ లోని ఏ సి నగర్ లో ప్యాకేజీ 7 లో భాగం గా స్మార్ట్ సిటీ నిధులు రూ.2 కోట్ల 90 లక్షల వ్యయంతో ప్యాకేజీ 7 లో భాగం గా నిర్మించే సి సి రోడ్డు పనులను అదే డివిజన్ లో రూ 30 లక్షల బల్దియా సాధారణ నిధులతో నిర్మించే అంతర్గత రహదారుల పనులను గురువారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పనులు కేటాయించి నిధులు మంజూరు చేయక పోవడం వల్ల కాంట్రాక్టర్లు వివిధ అభివృద్ధి పనులకు టెండర్లు వేయడానికి ముందుకు వచ్చే పరిస్థితి లేదని, ప్రజల అవసరాలు సమస్యలను దృష్టిలో ఉంచుకొని వర్షాకాలం వస్తే పనులు చేపట్టే పరిస్థితి ఉండదని, ఇందుకోసం కాంట్రాక్టర్లను ఒప్పించి మెప్పించి శంకుస్థాపనలు నిర్వహిస్తున్నామని ఈ పనులు జరిగితేనే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి నగర పర్యటనకు విచ్చేసిన క్రమం లో నగరానికి నిధుల వరాల జల్లులు ప్రకటించారని అట్టి పనులకు డిపిఆర్ లు తయారు చేసి ముందుకు వెల్లుతున్నామని, కార్పొరేషన్ లో నిధుల కొరత వల్ల బిల్లుల చెల్లింపులు జరగక కాంట్రాక్టర్లు అభివృద్ధి పనులు చేయడం లేదని గుర్తించి పెండింగ్ బిల్లుల చెల్లింపు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ నగరానికి ప్రత్యేకంగా రూ.187 కోట్లను విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఇక ముందు నుండి అభివృద్ధి పనులలో వేగం పెరుగుతుందని, ప్రస్తుతం శంకుస్థాపనలు నిర్వహిస్తున్న తరుణం లో ఆయా కాలనీవాసులు కొన్ని కొత్త పనులకు విజ్ఞప్తులు చేస్తున్నారని ఎప్పటికప్పుడు వాటిని అధికారులు నమోదు చెసుకుంటున్నారని, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు వారి సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని, తనతోపాటు మేయర్ కమిషనర్ లు కార్పొరేటర్ల యొక్క సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తున్నామని అన్నారు. మర్రి వెంకటయ్య కాలనీలో అభివృద్ధి పనులను శంకుస్థాపనల నేపథ్యంలో పరిసర ప్రాంతాలకు చెందిన ఐదు కాలనీలకు చెందిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు స్థానికంగా ఉన్న డ్రైన్ సమస్యను తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని వెంటనే కమిషనర్ కు తెలియజేసి పరిష్కరించాలని కోరడం జరిగిందని అన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం, విద్య, వైద్యం లను ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని, రేషన్ కార్డుల అందజేత ప్రక్రియ కొనసాగుతుందని, అర్హులైన నిరుపేదలకు దశలవారీగా సంక్షేమ కార్యక్రమాలను అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి కమిషనర్ డాక్టర్ అశ్విని వాకడే అదనపు కలెక్టర్ సంధ్య రాణి కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామి సోమిశెట్టి ప్రవీణ్ ఈ ఈ శ్రీనివాస్ డి ఈ రాజ్ కుమార్ ఏ ఈ హరికుమార్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రయివేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందించాలి..

## జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూదన్



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని యోధా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, దేవ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రులలోని అల్ట్రా సౌండ్ మెషిన్ లను పరిశీలించారు. అనంతరం జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ.. ప్రైవేటు ఆసుపత్రులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వైద్య సేవలు అందించాలని అనుమతి పత్రాలను, వార్డులలో మరియు పేషెంట్స్ కి అందిస్తున్న సేవలు వారికి కల్పిస్తున్న సౌకర్యాలు గురించి ఆసుపత్రులలో బోర్డులు ఏర్పాటు చేయాలని ఆసుపత్రులకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని రిజిస్ట్రేషన్ లేని ఆస్పత్రులపై చట్టపర్యమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆసుపత్రి రిజిస్ట్రేషన్ పత్రాలు, బయో మెడికల్ వేస్ట్ రిజిస్ట్రేషన్, పొల్యూషన్, ఫైర్ పత్రాలను తనిఖీ చేశారు ప్రైవేట్ ఆసుపత్రులలో చార్జిలిస్టు, టెస్టుల వివరాలు తెలిపే విధంగా బోర్డులు తెలుగులో ఏర్పాటు చేయాలన్నారు. డాక్టర్ల పేర్లు, స్టాఫ్ వివరాలు డిస్ప్లే చేసి ఉంచాలని తెలియజేశారు, అర్హత అలిగైన సిబ్బందిని మాత్రమే ఆసుపత్రులలో నియమించాలని సూచించారు. యోధ హాస్పిటల్ లో అల్ట్రాసౌండ్ మిషన్ పనితీరును పరిశీలించారు. ఆన్లైన్లో విధిగా అప్లోడ్ చేస్తున్నారా లేదా చూశారు రికార్డును పరిశీలించి సిజేరిన్ ఆపరేషన్లను తగ్గించి సాధారణ కాన్పులు చేయాలని సూచించారు. ప్రతి నెల విధిగా ఫామ్ ఎఫ్ మరియు సి సెక్షన్ ఆడిట్ ఫామ్ ఆఫీసుకు సబ్మిట్ చేయాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో పిఓ ఎంసి హెచ్ డాక్టర్ శ్రీదేవి డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టులో ప్రారంభమైన క్రీడోత్సవాలు

## లాంఛనంగా ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

భారతదేశ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆటలపోటీలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు గురువారం లాంఛనంగా ప్రారంభించారు. అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో ప్రధాన న్యాయమూర్తి కాసేపు ఆహ్లాదంగా గడిపారు. స్వయంగా క్యారం బోర్డు మరియు చెస్ ఆడి అందరిని ప్రోత్సహించారు. రోజువారీ బిజీ జీవితాల్లో క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జడ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే. సురేష్ కుమార్ , ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎన్. విష్ణువర్ధన్ రావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్ , డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ , అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, న్యాయవాదులు పగడాల ఆనందరావు, పరమేశ్వర్ , మంగళంపల్లి రాజకుమార్ , ఇందారపు శివకుమార్ , ఎన్. ప్రశాంత్, పరానంది సురేందర్, ఎం.డి. రఫీక్, మచ్చ వసంత , రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకుల భద్రతపై అధికారులు దృష్టి పెట్టాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త :

వినియోగదారుల సొమ్ము కాపాడేందుకు బ్యాంక్ అధికారులు బ్యాంకు భద్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వినియోగదారుల సొమ్మును భద్రపరుస్తున్న సంబంధిత బ్యాంక్ అధికారులు తీసుకోవాల్సిన భద్రత చర్యలపై వరంగల్ పోలీస్ కమిషనర్ ట్రైసిటి పరిధిలో ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంకులు, ప్రవైయిట్ బ్యాంకుల చెందిన బ్యాంకర్ల గురవారం పోలీస్ కమషనరేట్ కార్యాలయములో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ముందుగా వినియోగదారుల సోమ్ము భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను బ్యాంకర్లు వివరించారు. అనంతరం ఇటీవల జరిగిన కొన్ని సంఘటనను ఉదారణగా ప్రస్తావిస్తూ బ్యాంకర్ల తప్పిదాలపై పోలీస్ కమిషనర్ వివరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ బ్యాంకర్లకు పలుసూచనలు చేస్తూ బ్యాంకర్లు తప్పనిసరిగా బ్యాంకులతో పాటు ఏటియంల భద్రత కోసం సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయడంతో పాటు వారు ఏవిధంగా విధులు నిర్వహిస్తున్నారని సంబంధిత బ్యాంక్ అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీ చేయాల్సి వుంటుందని. ముఖ్యంగా సిసి కెమెరాల పనీతీరుకు ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, వీలైనంత వరకు బ్యాంక్ లోపల, బయట వైపు సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని. ముఖ్యంగా చోరీ యత్నించే అవకశాలు వున్న ప్రదేశాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని. అలాగే సిసి కెమెరాల దృష్యాలను క్లౌడ్ స్టోరేజీ లేదా ప్రత్యామ్నయ స్టోరేజ్ సిస్టంలో భద్రపర్చాలని. బ్యాంక్ పరిసరాల్లో ఎప్పటికప్పుడు పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు వెలుగు కోసం లైట్లను ఏర్పాటు చేయాలని. ప్రస్తుతం నూతన టెక్నాలజీ సంబంధించి అలారములను ఏర్పాటు చేసుకోవడం పాటు, అధిక భద్రత వున్న అల్మారాలను ఏర్పాటు చేసుకోవాల్సి వుంటుందని. బ్యాంక్ ప్రధాణ కార్యాలయము నిబంధనలను అనుసరించి సాయుధ సిబ్బందితో తగిన భద్రతతో ఏటియంల్లో డబ్బును లోడ్ చేసేందుకు డబ్బు ను తరలించే సమయంలో బ్యాంకర్ల నిబంధనలను తప్పక పాటించాల్సి వుంటుందని. బ్యాంక్‌లో అనుమానస్పదంగా సంచరించే వ్యక్తుల పట్ల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, ఏసిపిలు జితేందర్,తిరుమల్,దేవేందర్ రెడ్డి,విజయ్‌కుమార్ పాల్గొన్నారు.